


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం, జనవరి 8, 2025

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-

## కాంగ్రెస్, బీజేపీ పరస్పర దాడులు

ముగ్గురు బీజేపీ నేతలతోపాటు అబిడ్స్ ఇన్‌స్పెక్టర్‌కు గాయాలు

అనంతరం గాంధీభవన్ ముట్టడికి ప్రయత్నించిన బీజేపీ కార్యకర్తలు

కాంగ్రెస్ నేతల ప్లెక్సీల చించివేత

రమేశ్ బిదూరీ వ్యాఖ్యలకు నిరసనగా

బీజేపీ రాష్ట్ర కార్యాలయాన్ని ముట్టడించిన కాంగ్రెస్ శ్రేణులు



హైదరాబాద్ : హైదరాబాద్‌లోని నాంపల్లి వద్ద బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య ఘర్షణ తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ ప్రియాంకాగాందీని ఉద్దేశించి ఢిల్లీ బీజేపీ నేత రమేశ్ బిదూరీ చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహించిన కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు మంగళవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయాన్ని ముట్టడించేందుకు వచ్చారు. వారిని అడ్డుకునేందుకు బీజేపీ కార్యకర్తలు సిద్ధమయ్యారు. ఈ క్రమంలోనే కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు బీజేపీ కార్యాలయంపైకి కోడిగుడ్లు, రాళ్లు విసిరారు. కర్రలతో దాడికి ప్రయత్నించడంతో ప్రతిగా బీజేపీ కార్యకర్తలు ఎదురుదాడికి ఉపక్రమించారు. దీంతో రెండు పార్టీల కార్యకర్తల మధ్య

(మిగతా 2వ పేజీలో)



## కొత్త మెట్రోలకు ఏప్రిల్‌లో టెండర్లు

### మెట్రోలు, ఎలివేటెడ్ కారిడార్లపై సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశం

హైదరాబాద్: ఫ్యూచర్ సిటీ, శామీర్‌పేట్, మేడ్చల్ మెట్రో మార్గాలకు సంబంధించి వచ్చే ఏప్రిల్‌లో టెండర్లు పిలవాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మార్చిలోగా డీపీఆర్‌లు (సమగ్ర ప్రాజెక్టు నివేదికలు) పూర్తి చేసి, కేంద్రం నుంచి అనుమతి తీసుకోవాలని సూచించారు. హైదరాబాద్ నగరంలో మెట్రో విస్తరణ, రేడియల్ రోడ్ల నిర్మాణాలు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణాలపై సీఎం మంగళవారం తన నివాసంలో సమీక్ష నిర్వహించారు. రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం- ఫ్యూచర్ సిటీ మెట్రో (40 కి.మీ), జేబీఎస్-శామీర్‌పేట మెట్రో (22 కి.మీ), ప్యారడైజ్- మేడ్చల్ మెట్రో (23 కి.మీ) మార్గాలకు సంబంధించిన భూ సేకరణను వెంటనే పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఎలివేటెడ్ కారిడార్ల విషయంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో

(మిగతా 2వ పేజీలో)

## సుప్రీంలో న్యాయపోరాటం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడి

'క్వాష్' కొట్టివేతపై సర్వోన్నత న్యాయస్థానానికి

న్యాయవాదుల సమక్షంలో ఏసీబీ విచారణ జరిపేలా హైకోర్టుకు..

కోర్టు నాకు ఉరిశిక్ష వేసినట్లుగా కాంగ్రెస్ నాయకులు చంకలు గుద్దుకుంటున్నారు

రేవంత్ మొగోడైతే ఫార్ములా-ఈ పై తన జూబ్లీహిల్స్ ప్యాలెస్‌లో చర్చ పెట్టాలని సవాల్

హైకోర్టు తీర్పు నేపథ్యంలో కేటీఆర్‌తో పార్టీ ముఖ్యనేతల భేటీ



హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం అధికారాన్ని అడ్డు పెట్టుకుని తనపై బురదచల్లేందుకు పెట్టిన అక్రమ కేసులపై పోరాడేందుకు రాజ్యాంగం, చట్టపరంగా ఉన్న హక్కు లను ఉపయోగించుకుంటానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఏసీబీ ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని కోరుతూ తాను దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేయడంపై సుప్రీంకోర్టును ఆశ్రయించినట్లు తెలిపారు. అక్కడ న్యాయపోరాటం కొనసాగుతుందన్నారు. మరోవైపు 9న జరిగే ఏసీబీ విచారణకు తన న్యాయవాదులతో పాటు హాజరయ్యేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ బుధవారం హైకోర్టును ఆశ్రయించనున్నట్లు తెలిపారు. హైకోర్టు నుంచి ఉపశమనం దొరికితే ఏసీబీతో పాటు ఈ నెల 16న ఈడీ విచారణకు కూడా హాజరవుతానని ప్రకటించారు. మంగళవారం రాత్రి కేటీఆర్ బంజారాహిల్స్‌లోని నందినగర్ నివాసంలో పార్టీ నేతలతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. 'చట్టంపై గౌరవంతో ఏసీబీ విచారణకు సోమవారం న్యాయవాదితో కలిసి వెళ్లి 45 నిమిషాలు ఎదురుచూశా. లగచర్ల కేసులో

(మిగతా 2వ పేజీలో)

## సైబర్‌నేరాలు.. బ్యాంకులదే బాధ్యత

మూడ్రోజుల్లోపు ఫిర్యాదు చేస్తే


బాధితులకు పరిహారం చెల్లించాలి

ఖాతాదారులూ జాగ్రత్తగా ఉండాలి

గువాహటికి చెందిన ఓ బాధితుడి

కేసులో సుప్రీంకోర్టు కీలక తీర్పు

94 వేలు చెల్లించాలని ఎస్‌బీఐకి ఆదేశం



## రూ.25,700 కోట్లు

### భారత్‌లో మైక్రోసాఫ్ట్ పెట్టుబడులు

కృత్రిమ మేధ, క్లౌడ్ ఇన్‌ఫ్రా విస్తరణకు ఖర్చు పెడతాం

2030 నాటికి కోటి మందికి ఏఐ నైపుణ్య శిక్షణ

'అడ్వాంటేజ్ ఇండియా' రెండో విడతలో భాగంగా..

ఏఐ ఆవిష్కరణల రంగంలో భారత్ లీడర్‌గా

ఎదుగుతోంది: మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల

2లో



## అర్జీలూ ఆన్‌లైన్‌లో !

- కుప్పంలో 'జన నాయకుడు' పోర్టల్‌ను ప్రారంభించిన సీఎం
- 8 సార్లు గెలిపించిన నియోజకవర్గానికి నేను చేయాల్సింది చాలా ఉంది
- నేడో రేపో టీడీపీ కోటి సభ్యత్వం
- కార్యకర్తలకు ఆమోదయోగ్యమైన వారికే నామినేటెడ్ పదవులు
- పార్టీ పోస్టులు కూడా ముఖ్యమైనవే
- మే నెలలోగా అన్ని రకాల పదవులూ భర్తీ
- గత ఐదేళ్లలో కబ్జాలు, వివక్షలు
- అన్నీ సరిదిద్దడానికి 4-5 నెలలు: బాబు
- కుప్పంలో రెండో రోజూ పర్యటన



కుప్పం: సొంత నియోజకవర్గం కుప్పం నుంచి వినూత్న ప్రయోగాలు చేసే ముఖ్యమంత్రి చంద్రబాబు.. తాజాగా మరో కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రజలు, కార్యకర్తలు ఇచ్చే అర్జీలను ఇక నుంచి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని నిర్ణయించారు. ఇందుకోసం 'జన నాయకుడు' పేరుతో ఓ పోర్టల్‌ను సిద్ధం చేశారు. మంగళవారం కుప్పం నుంచే దానికి

మిగతా 2వ పేజీలో...



2లో

## అండగా ఉంటా!

- వైద్య ఖర్చులన్నీ భరిస్తా.. మీకు జరగరాని నష్టం జరిగింది
- శ్రీతేజ తండ్రి భాస్కర్‌తో హీరో అల్లు అర్జున్
- కిమ్స్‌కు వెళ్లి బాలుడిని పరామర్శించిన సినీ నటుడు
- ఆరోగ్య పరిస్థితిపై వాకబు.. 20 నిమిషాలు ఆస్పత్రి వద్దే
- పోలీసులకు ముందే సమాచారం.. ఆస్పత్రి వద్ద బందోబస్తు

## సైబర్‌నేరాలు.. బ్యాంకులదే బాధ్యత

న్యూఢిల్లీ, జనవరి 7: కస్టమర్ కేర్ మోసాలు.. మాల్‌వేర్‌తో బ్యాంకు ఖాతాలను ఖాళీ చేసే సైబర్ నేరాల విషయంలో బాధితులకు ఊరట కలిగించేలా సుప్రీంకోర్టు కీలక తీర్పునిచ్చింది. అనుమతి లేని/మోసపూరిత ఆన్‌లైన్ లావాదేవీల కారణంగా తమ ప్రమేయం లేకుండానే ఖాతాలోని డబ్బు పోగొట్టుకున్న బాధితులు మూడ్రోజుల్లో ఫిర్యాదు చేస్తే.. బ్యాంకులు పరిహారం ఇవ్వాల్సిందేనని తేల్చిచెప్పింది. అయితే.. భారతీయ రిజర్వ్ బ్యాంకు 2017 జూలై 6న ఇచ్చిన సర్క్యులర్‌లో పేర్కొన్నట్లుగా బాధితులు మూడ్రోజుల్లో ఫిర్యాదు చేస్తే.. థర్డ్‌పార్టీ యాప్, వ్యక్తుల ద్వారా జరిగే మోసాల విషయంలోనూ బాధితులకు ఊరట కలిగించాల్సిన బాధ్యత బ్యాంకులదేనని స్పష్టం చేసింది. గువాహటికి చెందిన పల్లభ్ భౌమిక్ అనే బాధితుడి విషయంలో జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ ఆర్.మహాదేవన్‌ల ధర్మాసనం ఈ మేరకు తీర్పునిచ్చింది. కేసు పూర్వాపరాల్లోకి వెళ్తే.. బాధితుడు 2021లో ప్రపంచ దిగ్గజ గార్మెంట్స్ సంస్థ లూయిఫిలిప్ నుంచి రూ.4 వేలు వెచ్చించి, ఓ బ్లేజర్ కొనుగోలు చేశారు. ఆ తర్వాత.. దాన్ని వాపస్ చేస్తానంటూ లూయిఫిలిప్ వెబ్‌సైట్‌లో కస్టమర్ కేర్‌కు సమాచారం ఇచ్చారు. తనకు రూ.4 వేలను వెనక్కి ఇవ్వాలని కోరారు. అయితే.. 2021లో లూయిఫిలిప్ వెబ్‌సైట్ హ్యాకింగ్‌కు గురై.. ఆ సైట్ నియంత్ర హ్యాకర్ల చేతికి వెళ్లిపోయింది. వెబ్‌సైట్‌లో కస్టమర్‌కేర్‌ను సంప్రదించినట్లు బాధితుడు భావించినా.. దీన్ని సైబర్ నేరగాళ్లు అవకాశంగా మలచుకుని, లూయిఫిలిప్ మేనేజర్ పేరుతో ఫోన్ చేశారు. "తప్పకుండా మీ సొమ్మును తిరిగి ఇస్తాం. అయితే.. మీరు మేము పంపే లింకు ద్వారా యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలి" అని సూచించారు. బాధితుడు ఆ యాప్‌ను ఇన్‌స్టాల్ చేయగానే.. అతని ఎస్‌బీఐ ఖాతాలో ఉన్న రూ.94,204.80 గూగుల్‌పే ద్వారా సైబర్ నేరగాళ్ల ఖాతాకు బదిలీ అయ్యింది. తన ఖాతా ఖాళీ అవ్వడంతో బాధితుడు ఎస్‌బీఐ కస్టమర్ కేర్‌కు ఫోన్ చేసి, జరిగిన మోసంపై ఫిర్యాదు చేశారు. అయితే గూగుల్‌పే ద్వారా లావాదేవీలు జరిగినందున తాము బాధ్యులం కాదని కస్టమర్‌కేర్ సిబ్బంది సమాధానమిచ్చారు. దాంతో బాధితుడు గువాహటి పోలీసులు, అసోం సీఐడీ సైబర్ క్రైమ్ సెల్, జాతీయ సైబర్ నేరాల నమోదు పోర్టల్‌లో ఫిర్యాదు చేశారు. ఆర్‌బీఐ అంబుడ్స్‌మన్‌ను సంప్రదించినా.. న్యాయం జరగకపోవడంతో గువాహటి హైకోర్టును ఆశ్రయించారు. ఈలోగా నిందితుడు ఉత్తరప్రదేశ్‌కు చెందినవాడని సైబర్ క్రైమ్ పోలీసులు గుర్తించారు.

## అర్జీలూ ఆన్‌లైన్‌లో !

(మొదటిపేజీ తరువాయి)

శ్రీకారం చుట్టారు. భవిష్యత్‌లో దీనిని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామన్నారు. మంగళవారం రెండో రోజు ఆయన కుప్పంలో బిజీబిజీగా గడిపారు. టీడీపీ కార్యాలయంలో 'జననాయకుడు' పోర్టల్‌ను ప్రారంభించి.. అది పనిచేసే తీరును పరిశీలించారు. సిబ్బంది అర్జీలను ఎలా తీసుకుని నమోదు చేస్తున్నారో గమనించారు. కొన్ని అర్జీలను తానే పరిశీలించి తక్షణం పరిష్కరించారు. అనంతరం కార్యాలయ ఆవరణలో ప్రజల నుంచి సుమారు 1,090 అర్జీలను స్వీకరించారు. వాటిని పరిష్కరించాలని అక్కడికక్కడే అధికారులను ఆదేశించారు.ఆ తర్వాత విలేకరుల సమావేశంలో మాట్లాడారు. '8 సార్లు గెలిపించిన కుప్పం నియోజకవర్గానికి నేను చేయాల్సింది చాలా ఉంది. ఇచ్చిన హామీలను నెరవేర్చే బాధ్యత నాది. ఎమ్మెల్యే హోదాలో ఇక్కడ సమస్యల పరిష్కారానికి జననాయకుడు పోర్టల్‌ను ఏర్పాటు చేసుకున్నాను. అరాచక పాలనకు వైసీపీ పరాకాష్ఠ. నాతో సహా మా శ్రేణుల మీద కేసులు పెట్టారు. రాజకీయ కక్షతో ఐదేళ్లలో మీడియాపై పెట్టిన కేసులను కూడా తొలగించేస్తాం' అని చెప్పారు. టీడీపీ చరిత్రలో ఎప్పుడూ కోటి సభ్యత్వం నమోదు కాలేదని.. నేడో రేపో ఆ లక్ష్యాన్ని చేరుకోనున్నామని తెలిపారు. కార్యకర్తల్లో ఆమోదయోగ్యమైన వారికే గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పదవులిస్తామన్నారు. ప్రభుత్వ పదవులతోపాటు పార్టీలో ఇచ్చే పదవులు కూడా ముఖ్యమైనవేనని.. మే నెలలోగా అన్నిరకాల పదవులనూ భర్తీ చేస్తామని స్పష్టం చేశారు. ఎనీవేర్ రిజిస్ట్రేషన్ మంచిదేనని.. కానీ గత ఐదేళ్లలో రికార్డులను తారుమారు చేసి ఇష్టానుసారం రిజిస్ట్రేషన్లు చేసుకున్నారని సీఎం ధ్వజమెత్తారు. వాటన్నింటినీ పరిష్కరిస్తామన్నారు. అందుకే రెవెన్యూ సదస్సులు వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. గోదావరి–పెన్నా అనుసంధానం, పోలవరం–బనకచర్ల అనుసంధానం.. రాష్ట్రానికి గేమ్ చేంజర్ లాంటివి. వేల టీఎంసీలు సముద్రంలో కలిసిపోతున్నాయి.

## రూ.25,700 కోట్లు

బెంగళూరు, జనవరి 7: భారతదేశంలో కృత్రిమ మేధ (ఏఐ), క్లౌడ్ కంప్యూటింగ్ సామర్థ్యాల విస్తరణకు, కొత్త డేటా సెంటర్ల ఏర్పాటుకు, యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వడానికి.. 3 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.25,700 కోట్ల) పెట్టుబడులు పెట్టనున్నట్టు మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల ప్రకటించారు. అలాగే.. తాము చేపట్టిన 'అడ్వాంటైజ్ (%ూణవాూచీూ(×)+జు%) ఇండియా' కార్యక్రమం రెండో విడతలో భాగంగా వచ్చే ఐదేళ్లలో (2030 నాటికి) కోటి మంది భారతీయులకు ఏఐ నైపుణ్యాలకు సంబంధించిన శిక్షణ ఇవ్వనున్నట్టు వెల్లడించారు. ఏఐ ఆవిష్కరణల విషయంలో భారత్ వేగంగా లీడర్‌గా ఎదుగుతోందని ఆయన కొనియాడారు. ప్రస్తుతం భారత పర్యటనలో ఉన్న ఆయన.. మంగళవారం బెంగళూరులో నిర్వహించిన ఒక కార్యక్రమంలో ఈ పెట్టుబడుల ప్రకటన చేశారు. ఈ పెట్టుబడులు దేశవ్యాప్తంగా ఎంతో మంది ప్రజలకు, సంస్థలకు ఉపయోగపడతాయని సత్య నాదెళ్ల ఆశాభావం వ్యక్తం చేశారు. భారత్‌లో ఏఐ ఇన్నోవేషన్‌ను వేగవంతం చేయడం ద్వారా.. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా (వికసిత్ భారత్) మార్చాలన్న ప్రధాని మోదీ స్వప్నం సాకారం కావడానికి ఈ పెట్టుబడి ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. మనదేశంలో ప్రస్తుతం ఉన్న మైక్రోసాఫ్ట్ డేటా సెంటర్లకు అదనంగా మరొకటి 2026లో అందుబాటులోకి రానుంది. ఆయా డేటాసెంటర్ ప్రాంగణాల్లో క్లౌడ్, ఏఐ మౌలికసదుపాయాలను మైక్రోసాఫ్ట్ ఈ పెట్టుబడుల సాయంతో విస్తరించనుంది. దేశంలో నానాటికీ పెరుగుతున్న ఏఐ స్టార్టప్‌లు, పరిశోధకుల అవసరాలను తీర్చే 'ఏఐ కంప్యూటింగ్ ఎకోసిస్టమ్'ను అభివృద్ధి చేయనుంది. మనదేశంలోనే కాదు.. ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో ఏఐ ఇన్‌ఫ్రా, డేటాసెంటర్ల అభివృద్ధికి మైక్రోసాఫ్ట్ సంస్థ వందల కోట్ల డాలర్లు గుమ్మరిస్తోంది. ఈ ఒక్క ఏడాదిలోనే ఇలా 8000 కోట్ల డాలర్లు (దాదాపు రూ.6.8 లక్షల కోట్లు) ఖర్చు పెట్టేందుకు ప్రణాళికలు రచించింది. ఆశాభావం వ్యక్తమవుతోంది. మైక్రోసాఫ్ట్ సంస్థ మనదేశంలో 2024లో ప్రారంభించిన 'ఎడ్వాంటైజ్ ఇండియా' పథకంలో భాగంగా.. ఏడాదిలో 20 లక్షల మందికి ఏఐ నైపుణ్యాలను కల్పించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఏడాది ముగిసే సమయానికి ఆ అంచనాలను మించి.. 24 లక్షల మందికి శిక్షణ ఇవ్వగలిగింది. వారిలో 65 శాతం మంది మహిళలు కాగా.. 74% మంది ద్వితీయ, తృతీయ శ్రేణి పట్టణాలవారే! ప్రపంచవ్యాప్తంగా ఏఐ నైపుణ్యాలను నేర్చుకుంటున్నవారిలో భారతీయ నిపుణులు ఎక్కువగా ఉంటున్నారని మైక్రోసాఫ్ట్ సంస్థ పేర్కొంది. ఈ క్రమంలోనే 'ఎడ్వాంటైజ్ ఇండియా' రెండో విడత పథకానికి శ్రీకారం చుట్టింది. ఆ దిశగా మైక్రోసాఫ్ట్ రిసెర్చ్ (ఎంఎస్‌ఆర్) ల్యాబ్ ఇప్పటికే ఏఐ ఇన్నోవేషన్ నెట్‌వర్క్ పేరుతో ఫిజిక్స్‌వాలా, రెమిడియో, సాఫ్ట్‌ఎక్స్ వంటి స్టార్టప్‌లతో ఒప్పందాలు కుదుర్చుకుంటోంది. దేశీయ భాషల్లో లాంగ్వేజ్ లెర్నింగ్ మోడల్స్ రూపొందించడం, ప్రాంప్ట్ ఆప్టిమైజేషన్ వంటివాటిలో శిక్షణ ఇస్తోంది.

# నవ్యాంధ్రకు నవశకం

విశాఖపట్నం: ప్రధాని నరేంద్రమోదీ బుధవారం విశాఖకు వస్తున్నారు. అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్‌ను మరో ఎత్తుకు చేర్చుతూ రూ.రెండు లక్షల కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టనున్నారు. ఇందులో అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలం పూడిమడకలో ఏర్పాటుచేసే గ్రీన్ హైడ్రోజన్ హబ్ విలువే రూ.1.85లక్షల కోట్లు. రహదారులు, రైల్వే పనుల అంచనా రూ.19.5వేల కోట్లు. వీటితోపాటు మరో 10కిపైగా ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన చేయనున్నారు.అలాగే.. కొత్తగా నిర్మించిన, విస్తరించిన ఆరు రహదారులు, రైల్వే లైన్లు జాతికి అంకితం చేస్తారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత ఆయన రాష్ట్రానికి రావడం ఇదే మొదటిసారి. ప్రధాని వెంట సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా ఈ పర్యటనలో పాల్గొంటున్నారు. ఈ మేరకు రాష్ట్ర యంత్రాంగం, పోలీసు విభాగాలను సీఎస్ విజయానంద్, డీజీపీ ద్వారకా తిరుమల రావు అప్రమత్తం చేశారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నారు. ఈ మార్గంలోని రహదారిని ప్రత్యేక బలగాలు అదుపులోకి తీసుకున్నాయి. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి 1.5లక్షల మందిని సమీకరిస్తున్నారు. సభ వేదికపై మోదీతో పాటు గవర్నర్ అబ్దుల్ నజీర్, చంద్రబాబు, పవన్‌కల్యాణ్, కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు, భూపతిరాజు శ్రీనివాసవర్మ, రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, సత్యకుమార్, టీడీపీ రాష్ట్ర అ?ధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ పురందేశ్వరి, విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్, అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్, ఎలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యుడు సుందరపు విజయకుమార్ ఉంటారు. ప్రధానికి కుడి వైపున గవర్నర్, ఎడమ వైపున ముఖ్యమంత్రికి సీట్లు కేటాయించారు. పవన్‌కల్యాణ్, చంద్రబాబు ప్రసంగించిన తరువాత ప్రధాని శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల శిలాఫలకాలు ఆవిష్కరించినఅనంతరం ప్రసంగిస్తారు. ప్రధాని ప్రసంగాన్ని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు అనువదిస్తారు.

**చిన్నపొరపాటు కూడా జరగొద్దు: సీఎస్, డీజీపీ**

ప్రధాని పర్యటనకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని సీఎస్ విజయానంద్ ఆదేశించారు. మంగళవారం ఆయన అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రధాని పర్యటనలో ఏ చిన్న పొరబాటుకూ ఆస్కారం లేకుండా పటిష్ఠమైన ఏర్పాట్లు చేయాలన్నారు. వాహనాల పార్కింగ్‌కు అవసరమైన చర్యలు తీసుకోవాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూసుకోవాలని, తాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లు, ఇతర సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఈ వీసీలో డీజీపీ ద్వారకా తిరుమలరావు వర్చువల్‌గా పాల్గొన్నారు. ఎస్పీజీ సమన్వయంతో పోలీస శాఖ కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. రోడ్ షో కోసం, సభ కోసం చేస్తున్న ఏర్పాట్లను విశాఖ జిల్లా కలెక్టర్ హరింధర ప్రసాద్ వివరించారు.

ఇంధన క్షేత్రంలో మైలురాయి.. గ్రీన్ హైడ్రోజన్ హబ్

భారతదేశ గ్రీన్ ఎనర్జీ రంగంలో ముఖ్యమైన మైలురాయి గ్రీన్ హైడ్రోజన్ హబ్. ఎన్‌టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్– న్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (ఎన్‌ఆర్‌ఈడీసీఏపీ) కలిసి దీనిని ఏర్పాటుచేస్తున్నాయి. బుధవారం ప్రధాని శంకుస్థాపన చేయనున్న ఈ ప్రాజెక్టుకు ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. ఇది ప్రభుత్వ రంగంలోనే మొట్టమొదటిది. ప్రాజెక్టు. అభివృద్ధి ప్రణాళికలో భాగంగా 300ఎకరాల విస్తీర్ణంలో 25 పారిశ్రామిక మాన్యుఫాక్చరింగ్ యూనిట్లు, ఇంకో 300 ఎకరాల్లో యుటిలిటీస్, సౌకర్యాలు, లాజిస్టిక్స్, రోడ్లు, పారిశ్రామిక కేంద్రాలు, విద్యుత్తు, నీటి సౌకర్యం, డీశాలినేషన్ ప్లాంట్లు, ఓడరేవు తదితర మౌలిక సదుపాయాలు కల్పించనున్నారు. దీనిపై సీఎస్ విజయానంద్ మంగళవారం విద్యుత్తు వినియో గ సంస్థలతో సమీక్షా సమావేశం నిర్వహించారు.దప్రధాని మోదీ విశాఖ సభా వేదికగా 12కు పైగా ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ఆరుకు పైగా రహదారులను జాతికి అంకితం చేసే కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఈ పనుల విలువ దాదాపు రూ. రెండు లక్షల కోట్ల పైమాటే. వేదికపై కూటమి పార్టీల నేతలంతా కనిపించనున్నారు. సీఎం, డిప్యూటీ సీఎంతో పాటు ఐటీ శాఖ మంత్రి లోకేశ్, కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి పాల్గొననున్నారు.

## అండగా ఉంటా!

హైదరాబాద్ : 'మీకు జరగరాని నష్టం జరిగింది...మీకు అండగా నేనుంటా. ఇలా జరుగుతుందని అనుకులేదు. బాబు పూర్తిగా కోలుకునే దాకా బాధ్యత నాదే. వైద్య చికిత్సకు అయ్యే ఖర్చులన్నీ భరిస్తాను' అని శ్రీతేజ తండ్రి భాస్కర్‌తో సినీ నటుడు అల్లు అర్జున్ అన్నారు. మంగళవారం ఉదయం పది గంటలకు అల్లు అర్జున్ కిమ్స్ ఆస్పత్రికి వచ్చారు. అక్కడ చికిత్స పొందుతున్న శ్రీతేజను ఆయన పరామర్శించారు. గతనెల 4న పుష్ప–2 సినిమా ప్రీమియర్ షో సందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటనలో రేవతి అనే మహిళ చనిపోగా, ఆమె కుమారుడు శ్రీతేజ తీవ్రంగా గాయపడ్డాడు. బాలుడిని హుటాహుటిన సికింద్రాబాద్ కిమ్స్ ఆస్పత్రిలో చేర్పించగా అప్పటి నుంచి అక్కడే చికిత్స పొందుతున్నాడు. అయితే పరామర్శ కోసం కిమ్స్




ఆస్పత్రికి వెళ్లేముందు తమకు సమాచారం ఇవ్వాలని రాంగోపాల్‌పేట్ పోలీసులు అల్లు అర్జున్‌కు గతంలోనే నోటీసులిచ్చారు. మంగళవారం ఉదయం అల్లుఅర్జున్ ఆస్పత్రికి వస్తున్నారని సమాచారం రావడంతో ఆస్పత్రి వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆస్పత్రి సిబ్బందిని కూడా ఆ పరిసరాల్లో లేకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. అల్లు అర్జున్ ఆస్పత్రికి రాకమునుపే తెలంగాణ ఎఫ్‌డీసీ చైర్మన్, నిర్మాత దిల్‌రాజ్ అక్కడికి చేరుకున్నారు. అల్లు అర్జున్ ఆస్పత్రికి వచ్చాక దిల్‌రాజ్‌తో కలిసి శ్రీతేజ వద్దకు వెళ్లారు. శ్రీతేజ ఆరోగ్య పరిస్థితిని కిమ్స్ ఆస్పత్రి మెడికల్ డైరెక్టర్ సంబిత్ సాహూను అడిగి తెలుసుకున్నారు. బాలుడికి మెరుగైన చికిత్స అందించాలని ఆయన వైద్యులకు సూచించారు. ఈ సందర్భంగా అక్కడే ఉన్న శ్రీతేజ తండ్రి బాస్కర్ వద్దకు వెళ్లి పరామర్శించారు. 'మీకు అండగా ఉంటాను. ఎలాంటి ఆందోళనా వద్దు. నేను అన్ని చూసుకుంటా' అని భరోసా ఇచ్చారు. దాదాపు 20 నిమిషాల పాటు అల్లు అర్జున్ ఆస్పత్రిలోనే ఉన్నారు. కాగా శ్రీతేజ ఆరోగ్యం నిలకడగా ఉందని కిమ్స్ వైద్యులు వివరించారు. వెంటిలేటర్, ఆక్సిజన్ అవసరం లేకుండా శ్రీతేజకు వైద్యం అందిస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం ఎలాంటి యాంటిబయాటిక్స్ అందించడం లేదని, బాలుడు క్రమంగా కోలుకుంటున్నాడని చెప్పారు. అప్పుడప్పుడు జ్వరం వచ్చి.. తగ్గుతోందని వెల్లడించారు.



# దాడి.. ప్రతిదాడి!

(మొదటిపేజీ తరువాయి)

బీజేపీ కార్యకర్తలు అడ్డుకోవడంతో.. దాదాపు గంటన్నరపాటు ఇరు పార్టీల నాయకుల మధ్య తీవ్ర ఘర్షణ జరిగింది. ఈ దాడికి ప్రతిగా.. బీజేపీ శ్రేణులు కూడా గాంధీభవన్ వరకు వెళ్లడంతో రెండుచోట్లా కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. స్థానికులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం మధ్యాహ్నం పన్నెండు నుంచి పన్నెండున్నర గంటల సమయంలో సుమారు 40 మంది కాంగ్రెస్ కార్యకర్తలు, మరో నాలుగు వాహనాలపై మరి కొంతమంది నాయకులు బీజేపీ ఆఫీసు వద్దకు వచ్చారు. లోపలికి దూసుకుపోవడానికి ప్రయత్నించారు. పోలీసుల సమక్షంలోనే బారికేడ్లను తొలగించి కొందరు అవతలివైపు దూకారు. కార్యాలయంపై రాళ్లు, కోడిగుడ్లు విసిరారు. బీజేపీ కార్యకర్తలు, నాయకులు వారిని అడ్డుకోవడంతో ఘర్షణ వాతావరణం నెలకొంది. ఇరు పార్టీల నేతలు ఆగ్రహంతో ఊగిపోతూ పరస్పరం రాళ్లు రువ్వుకున్నారు. ఫ్లెక్సీలు చింపేశారు. తోపులాటలు, దూషణలతో అక్కడ పరిస్థితి రణరంగంగా మారింది. నిరసనకారులు ప్రధాని నరేంద్రమోదీకి, బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రధాని దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యాలయం లోపల ఉన్న బీజేపీ నాయకులకు గాయాలయ్యాయి. ముగ్గురు సెక్యూరిటీ గార్డులు, పలువురు బీజేపీ నేతలతోపాటు. అబిడ్స్ ఇన్‌స్పెక్టర్‌కు గాయాలయ్యాయి.

**కాంగ్రెస్ కార్యాలయంపైకి..**

తమ పార్టీ ఆఫీసుపై కాంగ్రెస్ నేతల దాడిని నిరసిస్తూ.. 30–40 మంది బీజేపీ నాయకులు, కార్యకర్తలు కొందరు గాంధీభవన్ ముట్టడికి బయల్దేరారు. అడ్డుకున్న పోలీసులను తోసేసి అక్కడికి చేరుకున్నారు. సీఎం రేవంత్‌రెడ్డికి, రాహుల్ గాంధీకి, కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోలీసులు వారిని అడ్డుకోవడంతో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. పోలీసులు నచ్చజెప్పినా వినలేదు. దీంతో భద్రతా బలగాలు నాలుగువైపులా వారిని చుట్టుముట్టి బలవంతంగా ఈడ్చుకెళ్లి వ్యాన్‌లోకి ఎక్కించారు. బైక్‌లపై గాంధీభవన్ వైపు వెళ్లేందుకు యత్నించిన పలువురు కార్యకర్తలను కూడా పోలీసులు మధ్యలోనే అడ్డుకున్నారు. కాగా.. కాంగ్రెస్ నేతల దాడిలో గాయపడిన బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లును నాంపల్లి కేర్ ఆస్పత్రికి తరలించారు. ఆయన్ను పరామర్శించిన ఎంపీ ఈటల రాజేందర్.. ఆయన తలకు బలమైన గాయం అయిందని తెలిపారు. కాగా.. బీజేపీ కార్యాలయ సిబ్బంది ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన అబిడ్స్ పోలీసులు మంగళవారం రాత్రి 8 గంటల సమయానికి ఎనిమిది మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడిలో 40 నుంచి 60 మంది వరకు పాల్గొన్నట్లు పోలీసులు గుర్తించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయం చుట్టుపక్కల ఉన్న సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలిస్తున్నామని, మరింత మందిని అదుపులోకి తీసుకుంటామని అబిడ్స్ పోలీసులు పేర్కొన్నారు. మరోవైపు.. గాంధీభవన్‌ను ముట్టడించేందుకు ప్రయత్నించిన బీజేపీ నేతలపై బేగంబజార్ పోలీసులు కేసులు నమోదు చేశారు. ఇరుపార్టీల పరస్పర దాడుల నేపథ్యంలో నాంపల్లి పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ అయిపోయింది. ఎక్కడి వాహనాలు అక్కడే ఆగిపోవడంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందిపడ్డారు. కాగా.. ఈ దాడులను అంచనా వేయడంలో స్పెషల్ బ్రాంచ్ అధికారులు విఫలమయ్యారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

# సుప్రీంలో న్యాయపోరాటం

(మొదటిపేజీ తరువాయి)

ప్రకటించారు. మంగళవారం రాత్రి కేటీఆర్ బంజారాహిల్స్‌లోని నందినగర్ నివాసంలో పార్టీ నేతలతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. 'చట్టంపై గౌరవంతో ఏసీబీ విచారణకు సోమవారం న్యాయవాదితో కలిసి వెళ్లి 45 నిమిషాలు ఎదురుచూశా. లగచర్ల కేసులో పట్నం నరేందర్‌రెడ్డి ఇవ్వని స్టేట్‌మెంట్‌ను కూడా ఇచ్చినట్లుగా మీడియాకు లీకులు ఇచ్చారు. దీనిని దృష్టిలో పెట్టుకుని న్యాయవాదుల సమక్షంలో విచారణ జరగాలని కోరుకుంటే నా హక్కులకు భంగం వాటిల్లేలా చేశారు. న్యాయవాదుల సమక్షంలోనే ఏసీబీ విచారణ జరగాలని కోరుతూ హైకోర్టుకు వెళ్తున్నా. ఏసీబీ తప్పుడు ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయమంటూ నేను వేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టేస్తే నాకు ఉరిశిక్ష వేసినట్లుగా కాంగ్రెస్ నాయకులు చంకలు గుద్దుకుంటున్నారు.

**బ్రోకర్లు, దొంగలకు అవినీతే కన్పిస్తుంది**

ఫార్ములా–ఈ వ్యవహారంలో అసెంబ్లీ సమావేశాల్లో చర్చ పెట్టకుండా సీఎం పారిపోయాడు. రేవంత్.. మొగోడైతే తన జూబ్లీహిల్స్ ప్యాలెస్‌లో ప్రత్యక్ష చర్చ పెట్టాలి. అవినీతిపరులు, రూ.50 లక్షల సంచులతో దొరికిన బ్రోకర్లు, దొంగలకు ప్రతి పనిలో అవినీతి కనిపిస్తుంది. రాజకీయ కక్ష సాధింపులో భాగంగా నా మీద లొట్టపీసు కేసు పెట్టి చిట్టినాయుడు పైశాచిక, శు నకానందం పొందుతున్నాడు. సీఎం నోట వచ్చేది వేదవాక్కులు, సీఎం ఆఫీసు నుంచి వచ్చే లీకులు సూక్తులు కాదు. దుర్మార్గుల నుంచి చట్టపరమైన రక్షణ కోరితే కాంగ్రెస్ నేతలు ఆగమవుతున్నారు. కొందరు మంత్రులు న్యాయమూర్తుల తరహాలో శిక్షలు వేస్తున్నారు..'అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

నేను అణాపైసా అవినీతికి పాల్పడలేదు 'ఫార్ములా –ఈ రేస్‌లో అణాపైసా అవినీతి జరగలేదు. నేను అణాపైసా అవినీతికి పాల్పడలేదు. హైకోర్టు విచారణకు మాత్రమే అనుమతించింది, కుంభకోణం అని ఎక్కడా చెప్పలేదు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి చెందిన రాఘువ కన్‌స్ట్రక్షన్స్, మేఘా ఇంజనీరింగ్ కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పేరిట రూ.4,600 కోట్లు పనులు పంచుకున్నారు. కాంగ్రెస్ పార్టీకి మేఘా సంస్థ ఎలక్టొరల్ బాండ్లు ఇవ్వడం క్విడ్ ప్రోకో కిందకు వస్తుందా లేదా మంత్రి పొంగులేటి చెప్పాలి.









## రాష్ట్ర సగర యువజన సంఘం క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర - రాష్ట్ర గౌరవాధ్యక్షులు ముత్యాల హరికిషన్ సగర

భాగ్యనగర్ వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర సగర యువజన సంఘం క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న, తెలంగాణ రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర, గౌరవ అధ్యక్షులు ముత్యాల హరి కిషన్ సగర, పాల్గొని వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సగర యువత క్రీడల పై ఆసక్తిని పెంచు కోవాలని అన్నారు, క్రీడలతో రాష్ట్రస్థాయి సగరులతో స్నేహ సంబంధాలు మెరుగుపడతాయని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్దబుద్దుల సతీష్ సగర రాష్ట్ర మహిళ సంఘం అధ్యక్షురాలు శ్రీమతి గాండ్ల స్రవంతి సగర రాష్ట్ర మహిళా సంఘం కోశాధికారి శ్రీమతి జయమ్మ సగర రాష్ట్ర సగర యువజన సంఘం అధ్యక్షులు మర్క సురేష్ సగర,ప్రధాన కార్యదర్శి మహేంద్ర సగర కోశాధికారి సాయి గణేష్ సగర హన్మకొండ జిల్లా సగర యువజన సంఘం అధ్యక్షులు & వరంగల్ పశ్చిమ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కోడిపాక గణేష్ కుమార్ సగర మరియు సగర సంఘం పెద్దలు, నాయకులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# రైతు భరోసాను వానాకాలం పంటతో కలిపి రూ.15,000/-లు రైతుల ఖాతాల్లో జమ చేయాలి

### సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి



వార్తా మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 07 : రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో రైతాంగానికి రైతు భరోసా ఏటా ఎకరాకు రూ. 15,000/-లు చెల్లిస్తామని హామీ ఇచ్చి నేడు రాష్ట్ర క్యాబినెట్ రూ. 12,000/-లు చెల్లిస్తామని నిర్ణయించడం అన్యాయమని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి అనారు.సోమవారం రోజున చౌటుప్పల్ మండల పార్టీ జనరల్ బాడీ సమావేశం సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ రైతాంగ ఆత్మహత్యలకు కనీస మద్దతు ధర లభించకపోవడం, అప్పుల బారిన పడడమే కారణమని స్వామినాథన్ కమిషన్ గుర్తించి రిపోర్టును ప్రభుత్వాల ముందుంచిందన్నారు. రైతాంగ ఆత్మహత్యలు అరికట్టడానికి గత ప్రభుత్వం రైతు బంధును అమలు చేసిన విషయం మనకందరికీ తెలిసిందేనన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో రైతాంగ ఓట్లు ఆకర్షించడానికి కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో రైతు భరోసాకు ఏటా ఎకరాకు రూ. 15,000/-లు చెల్లిస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచినా వానాకాలం సీజన్ రైతు భరోసా ఎకరాకు రూ. 7,500/-లు ఇవ్వక పోవడంతో ఇస్తారో లేదో అని రైతాంగంలో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని తెలిపారు. రైతాంగం పంటలు సాగు చేయడానికి అప్పులు చేసి మరీ పెట్టుబడి పెట్టారని గుర్తు చేశారు. వానాకాలం సీజన్ అయిపోయి రాష్ట్రంలో యాసంగి పంటలు సాగవుతున్నాయి. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రకటించిన హామీ ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని ఇందిర మైండ్లను గ్రామసభల ధర ఎంపిక చేయాలని ప్రతి లబ్ధిదారునికి వచ్చే విధంగా అమలు చేయాలని రేషన్స్ కార్డ్స్, పింఛన్సు, ఇండ్ల స్థలాలు పంటలకు బోనస్సు భూమాతలో కాస్త కాలం పెట్టి భూ సమస్యలు పరిష్కరించాలని జనవరి 20 తారీకులోపు ప్రజా సమస్యలన్నీ పరిష్కరించాలని లేనియెడల ప్రజా సమస్యలపై ప్రజా పోరాటాలు పెద్ద ఎత్తున చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం రూ. 15,000/-లు కాదని రూ. 12,000/-లు ప్రకటించడం అన్యాయమన్నారు. రాష్ట్ర క్యాబినెట్ పునరాలోచించి రైతు భరోసా కింద ఏటా ఎకరాకు రూ. 15,000/-లు అందించాలన్నారు. వానాకాలంలో రైతు భరోసా డబ్బులు రైతాంగం ఖాతాల్లో జమ చేయాలన్నారు. ప్రభుత్వం తన ఆలోచన మార్చుకోకపోతే రైతాంగంలో వ్యతిరేకత పెరిగి జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గంగాదేవి సైదులు,జిల్లా కమిటీ సభ్యులు రాయగడ కిష్టయ్య,సీపీఎం మండల కమిటీ తడక మోహన్ ,మండల కమిటీ సభ్యులు బొజ్జ బాలయ్య, మండల కార్యవర్గ సభ్యులు చింతల సుదర్శన్, కొండ శ్రీశైలం, ఆదిమూలం నందీశ్వర్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధు కృష్ణ, డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు బోదాసు నరేష్, జంగయ్య, మహేష్, దేవేందర్, వసంత,ముత్యం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# అధికార మదంతో వీధి రౌడీల్లా రెచ్చిపోతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 7 : నిరసన పేరుతో భారతీయ జనతా పార్టీ కార్యాలయం పై రాళ్లతో దాడి చేసి కార్యకర్తలను గాయ పరచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. రాష్ట్రంలో అధికారంలో ఉన్నామనే తల బిరుసుతో ఇలాంటి చిల్లర వేషాలు వేస్తే భారతీయ జనతా పార్టీ చూస్తూ ఊరుకోదు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం చేతకాని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవస్థలను అడ్డుపెట్టుకొని గుండాల మాదిరిగా వ్యవహరిస్తే తరిమి తరిమి కొడతాం. సంఘ విద్రోహ శక్తులతో పోరాడి నిలిచిన చరిత్ర గల భారతీయ జనతా పార్టీ కార్యకర్తల ముందు ఈ పిల్లి బిత్తిరి వేషాలు పనిచేయవు. పోలీస్ వ్యవస్థ అధికార పార్టీకి కొమ్ము కాయకుండా బిజెపి కార్యాలయం పై




దాడి చేసిన ప్రతి ఒక్కరిని కఠినంగా శిక్షించకుంటే జరిగే పరిణామాలకు బాధ్యత వహించవలసి ఉంటుందని హెచ్చరించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యా నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ బోగ శ్రావణి

# సాగర్ ఆయకట్టు పెంచుతాం

### సమీక్షలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి

హైదరాబాద్: నాగార్జునసాగర్ డ్యామ్ స్పిల్‌వేకి పడిన గుంతలను పూడ్చివేసి ప్రాజెక్టును పటిష్టపరిచి.. దాని కింద ఆయకట్టు పెంపుదలకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. డ్యామ్ మరమ్మతులపై ఐఐటీ రూర్కీ నిపుణులతో అధ్యయనం జరిపించాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. సాగర్ కెనాల్ నెట్‌వర్క్‌కు సైతం మరమ్మతులు నిర్వహించాలని సూచించారు. నాగార్జునసాగర్ నియోజకవర్గం పరిధిలోని ప్రాజెక్టుల పనుల పురోగతిపై మంగళవారం ఆయన జలసౌధలో కాంగ్రెస్ సీనియర్ నేత కె.జానారెడ్డితో కలిసి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఐడీసీ) పరిధిలోని 334 చిన్న ఎత్తిపోతల పథకాలు కింద 4,69,138 ఎకరాల ఆయకట్టు ఉండగా.. కొన్ని లిఫ్టులు పూర్తిగా, మరి కొన్ని పాక్షికంగా పనిచేస్తున్నాయని మంత్రి ఉత్తమ్ తెలిపా రు. పూర్తి సామర్థ్యంతో సాగునీటి సరఫరా చేసేలా ఈ లిఫ్టులను పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించారు. చిన్న ఎత్తిపోతల పథకాలే రైతులకు ప్రయోజనం చేకూర్చుతాయని, వాటికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. నెల్లికల్లు ఎత్తిపోతల పథకం తొలి దశ పనులను సత్వరం పూర్తి చేసి వచ్చే ఖరీఫ్ నాటికి ఆయకట్టుకు నీళ్లు అందించాలని ఆదేశించారు. రూ. 664. 8 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు పూర్తయితే 24,624 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు లభిస్తుందని తెలిపారు. ఖరీఫ్ నాటికి ప్రాజెక్టు తొలి దశ పనులు పూర్తి చేసి 7,600 ఎకరాలకు నీరందించాలని ఆదేశించారు. ఎస్-ఎల్‌బీసీ ప్రాజెక్టులో భాగమైన హైలెవల్, లోలెవల్ కాల్వల మధ్య 15 కి.మీల లింక్ కాల్వ నిర్మాణం విషయంలో ముందుకు వెళ్లాలని మంత్రి ఉత్తమ్ నిర్ణయించారు. మేడవార్మ్, పోతునూరు, సంగారం, పెద్దవూర, తుంగతుర్తి చెరువులను అనుసంధానం చేస్తూ లింక్ కాల్వను నిర్మిస్తామని చెప్పారు. రూ. 62. 26 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న లింక్ కాల్వ నిర్మాణానికి 65. 02 ఎకరాల భూసేకరణ జరపాల్సి ఉండగా, ఇప్పటికే 43. 31 ఎకరాల సేకరణ పూర్తయ్యిందని, తక్షణమే టెండర్లు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. రూ. 125 కోట్ల అంచనా వ్యయంతో 0%-%63 కి.మీల లోలెవల్ కాల్వ లైనింగ్ పనులను చేపడుతామని తెలిపారు. అదనంగా లోలెవల్ కాల్వకు సంబంధించిన డీ%-%1 నుంచి డీ%-%27 వరకు డిస్ట్రిబ్యూటరీలకు 60 మి.మీల మందంతో కాంక్రీట్ లైనింగ్ వేసి కాల్వ సామర్థ్యాన్ని పునరుద్ధరిస్తామని చెప్పారు. 90. 43 కి.మీల పొడవైన ఈ డిస్ట్రిబ్యూటరీల లైనింగ్‌కు రూ. 42. 26 కోట్లతో అంచనాలు సిద్ధం చేశామని వెల్లడించారు.




## ఆలిండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్స్ ఓయూ నూతన కమిటీ ఎన్నిక

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 7 : ఆల్ ఇండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ ఉస్మా నియా యూనివర్సిటీ నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు.ఓబిసి కమ్యూనిటీ అభివృద్ధి, సంక్షేమం కోసం ఏఐఓబిసి ఎస్ఏ ఓయూ కృషి చేస్తుందని నూతన కమిటీ పేర్కొంది. అదేవిధంగా విద్య, సాధికారత కోసం ఆందోళన చేపడుతామన్నారు. మా బహుజన యోధుల తిరుగులేని మద్దతుతో, మరింత సమగ్రమైన, సమానమైన సమాజాన్ని నిర్మించడానికి మేము కట్టుబడి ఉన్నామని తెలిపారు.ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అడ్మినిస్ట్రేషన్ విభాగం, ఉస్మానియా విశ్వవిద్యాలయం. అధ్యక్షులుగా బొడిగ మహేష్, సైన్స్ విభాగం, ఉస్మానియా విశ్వవిద్యాలయం. ఉపాధ్యక్షులుగా ప్రశాంత్ అదేవిధంగా లైబ్రరీ సైన్స్ ఉస్మానియా విశ్వవిద్యాలయం.. ఉపాధ్యక్షులుగా సింధు, డిపార్ట్‌మెంట్ ఆఫ్ మాస్ కమ్యూనికేషన్ అండ్ జర్నలిజం, ఉస్మానియా యూనివర్సిటీ. ప్రధాన కార్యదర్శిగా శ్రీకాంత్ యాదవ్,డిపార్ట్‌మెంట్ ఆఫ్ లింగ్విస్టిక్స్, ఉస్మానియా యూనివర్సిటీ.. ప్రధాన కార్యదర్శిగా రాకేష్ యాదవ్,డిపార్ట్‌మెంట్ ఆఫ్ సోషియాలజీ, ఉస్మానియా జాయింట్ సెక్రెటరీ గా కళ్యాణ్ యూనివర్సిటీ, కోఆర్డినేటర్ గా ఆర్ట్స్ కాలేజీ లైబ్రరీ విభాగం రాము గౌడ్,డిపార్ట్‌మెంట్ ఆఫ్ లింగ్విస్టిక్స్, ఉస్మానియా యూనివర్సిటీ. రాష్ట్ర కమిటీ సభ్యులు వినయ్ గౌడ్ తదితరులు లను ఎన్నుకున్నారు.



## ఉప్పల,రాధాకృష్ణ ట్రస్ట్ సేవలు చిరస్మరణీయం

### ఉప్పల ట్రస్ట్ చైర్మన్.. ఉప్పల వెంకటేష్.. రాధాకృష్ణ ట్రస్ట్ చైర్మన్.. దశరథ్ నాయక్

కల్వకుర్తి కడ్తాల్ వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండల0లో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో రాధాకృష్ణ మెమోరియల్ ట్రస్ట్ మరియు గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ గ్రామీణ ప్రాంతాల పేద ప్రజల ఆరోగ్యం కోసమే ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి 285 మంది కి షుగర్ బీపీ పరీక్షలు చేసి తాగిన మందులు ట్రస్టు ద్వారా అందించారు. ప్రజలు బాగుండాలని గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్యం పట్ల ప్రజలు నిర్లక్ష్యంగా ఉండకూడదని జాగ్రత్తగా ఉండాలని అవగాహన కల్పించేందుకు తరచూ ఉచిత వైద్య శిబిర్యాలని నిర్వహిస్తున్నట్లు కడ్తాల్ మండల మాజీ జడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్,ఆర్య వైశ్య సంఘం నాయకులు గంప శ్రీనివాస్ గుప్త తెలిపారు అదేవిధంగా ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్న ఉప్పల చారిట్రబుల్ ట్రస్ట్ చైర్మన్,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ కి,డాక్టర్ ఉప్పల అఖిల్ కి మరియు వారి కుటుంబానికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు రమేష్,మాజీ ఎంపీటీసీ గోపాల్, వసంత, యాదయ్య, రంగయ్య, అమృతం పాండు,మాజీ ఉప సర్పంచ్ వెంకటేష్, రామచంద్రయ్య,మార్చ శేఖర్, తిరుపతి,సందీప్,అబ్బు రమేష్,మహేందర్,వగ్గు మహేష్,సురిగిమల్ల శేఖర్, తుడుం శ్రీశైలం,గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## ఇంటి తాళాలు పగలగొట్టి 12 లక్షల విలువైన ఆభరణాలు చోరీ

మిర్యాలగూడ జనవరి 7:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలోని కృష్ణమానస కాలనీలో తాళం వేసిన పందిరి వేణు ఇంట్లో దొంగలు పడి సుమారు 12లక్షల రూపాయల విలువైన బంగారు, వెండి ఆభరణాలు కొంత నగదు చోరికి గురైంది ఇంటి తలుపుకు తాళం వేసి పందిరి వేణు ఈ నెల 5న కుటుంబంతో కలిసి తిరుపతి కి వెళ్లారు. మంగళవారం తెల్లవారుజామున వారు తిరిగి వచ్చి చూడగా, ఇంటి మెయిన్ డోర్ గొళ్ళెం తెరిచి ఉందని తెలిపారు. పడక గది తలుపు పగలగొట్టి అల్మారాను తెరిచి అందులో ఉన్న దాదాపు 15 తులాల బంగారం, వెండి ఆభరణాలు దొంగిలించబడ్డాయని పోలిసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. అల్మారా నుండి కొంత నగదు కూడా దొంగిలించారు. ఫిర్యాదును స్వీకరించి సెక్షన్ 331(4),305 బిఎన్ఎస్ కింద కేసు నమోదు చేశామని సిఐ కె.వీరబాబు తెలిపారు. క్లూస్ టీం సిబ్బంది సందర్శించి వేలి ముద్రలు సేకరింఎంఎచారు. దొంగిలించబడిన వస్తువులను త్వరగా రికవరీ చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు.





## శ్రీ ఆది మహావిష్ణు ఆలయంలో భక్తుల కోలాహలం.!

### ఆది మహావిష్ణువుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తజనం

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం, దేవలమ్మ నాగారం గ్రామంలోని శ్రీ ఆది మహావిష్ణు 9వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మొదటి రోజు నల్లగొండ జిల్లా, యాదాద్రి భువనగిరి జిల్లా, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్ పలు ప్రాంతాల నుంచి భక్తులు భారీగా పాల్గొన్నారు, ఆలయంలో మొదటి రోజు శ్రీ ఆది మహావిష్ణు ఆలయంలో స్వామిని దర్శించుకుని, ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సాయంత్రం 6:30 ల నుండి శ్రీ విష్ణు సహస్ర నామ పారాయణం, ప్రతిష్ట ఉత్సవ అనుజ, శత్రువేద విన్నపం వాసు దేవ పుణ్యాహవాచనం, రక్షబంధనం, ఆచార్యాది బుత్విక్ వరణం, మృతు%శీ% గ్రహణము, అంకురారోపణం, రాజ గోపుర శిఖరములకు జలాధివాసం, ఆరగింపు, తీర్థ ప్రసాద వినియోగము కార్యక్రమాలను నిర్వహించారు,

# దేవరకొండ టౌన్ ప్లానింగ్ అధికారి

# ఇష్టారాజ్యం




**బహిరంగంగా విధులను బహిష్కరిస్తున్న టిపిఓ**

**పట్టణంలో అక్రమ కట్టడాలకు ఆజ్యం చూస్తున్న టిపిఓ పనితీరు**

**ఉన్నత అధికారుల ఉత్తర్వులను లెక్కచేయని లేడీ బాస్**

**టౌన్ ప్లానింగ్ అధికారి పనితీరుపై అసహన వ్యక్తం చేస్తున్న కౌన్సిలర్లు**

**మున్సిపాలిటీ ఆదాయానికి గండి కొడుతున్న టిపిఓ పనితీరు**




దేవరకొండ జనవరి 07 వార్త మిర్రర్ : దేవరకొండ మున్సిపాలిటీలో టౌన్ ప్లానింగ్ అధికారి ఇష్టారాజ్యం ఉన్నతాధికారుల ఉత్తర్వులు బేకతర్ చేస్తు,సమయపాలన పాటించని, పట్టణ కౌన్సిలర్లకు అందుబాటులో లేని అసమర్ధత, అక్రమ కట్టడాలకు కొండంత అండ భరోసాను కల్పిస్తూ దేవరకొండ మున్సిపాలిటీ ఆదాయానికి గండి కొడుతున్న ఏకైక అసమర్ధత అవగాహన రాహిత్య ప్రభుత్వ ఉద్యోగి దేవరకొండ టౌన్ ప్లానింగ్ అధికారి కృష్ణకుమారి.. దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలోని ఇటీవల బాధ్యతలు స్వీకరించిన టౌన్ ప్లానింగ్ అధికారి కృష్ణకుమారిపై అనేక రకాల ఆరోపణలు దర్శనం ఇస్తున్నాయి.. దేవరకొండ పట్టణంలోని మున్సిపాలిటీ పరిధిలో దేవరకొండలో ఉన్న 20 వార్డులలో సభ్యులు వార్డ్ కౌన్సిలర్లు దేవరకొండ టౌన్ ప్లానింగ్ అధికారిపై ఆమె పని తీరుపై అసహనం వ్యక్తం చేస్తూన్నారు.. టౌన్ ప్లానింగ్ అధికారి పనితీరు ఏమాత్రం బాగోలేదని వార్డు సభ్యులకు అందుబాటులో లేకపోగా చరవాణి ద్వారా సంప్రదించిన స్పందించడం లేదని ఇలాంటి నిర్లక్ష్యం టౌన్ ప్లానింగ్ అధికారి ని వెంటనే బదిలీ చేయాలని వార్డు సభ్యులు ఉన్నతాధికారికి ఫిర్యాదు కూడా చేయడం జరిగింది. ముఖ్యంగా టౌన్ ప్లానింగ్ అధికారి మహిళా అనే చిన్నసాకుతో ఆమె ఆడింది ఆట పాడిందే పాటగా కనీస ప్రభుత్వ ఉద్యోగి గా పనిచేయని టౌన్ ప్లానింగ్ అధికారి దేవరకొండలో అనేక రకాల సమస్యలతో మున్సిపల్ కార్యాలయానికి వచ్చి వెళ్లే ప్రజలకు టౌన్ ప్లానింగ్ అధికారి కనీసం అందుబాటులో లేకపోవడం గమనార్హం.. ప్రభుత్వ అధికారిగా విధులు నిర్వహించడంలో అలసత్వం కార్యాలయానికి సమయానుసారం సమయపాలన పాటించని టౌన్ ప్లానింగ్ అధికారి కృష్ణకుమారి...

### విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తు!

దేవరకొండ టౌన్ మున్సిపాలిటీ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి ఇప్పటివరకు నిర్మాణాలకు అనుమతులు శూన్యం. మున్సిపాలిటీ సంపాదన నిర్వీర్యం చేసే దిశగా టౌన్ ప్లానింగ్ అధికారి పనితీరు. ఇది ఇలానే కొనసాగిస్తే దేవరకొండ మున్సిపాలిటీ అప్పుల ఊబిలో కురుకుపోతుందన్న అనుమానం లేకపోలేదు. ప్రభుత్వ అధికారై ఉంది ప్రభుత్వం నుండి జీతభత్యాలను తీసుకుంటూ ప్రభుత్వం కోసం పనిచేయకుండా విధులను నిర్వర్తిస్తున్నట్లు బహిష్కరిస్తున్న దేవరకొండ మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారి కృష్ణకుమారి..



### అక్రమ నిర్మాణాలకు ఆజ్యం పోస్తున్న టీపిఓ

పట్టణంలోని నూతనంగా నిర్మించే అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోపోగా సంబంధిత ఉన్నతాధికారి పర్యవేక్షణలో చర్యలు తీసుకోవాలని ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ ఆ ఉత్తర్వులను అమలుపరచకుండా అక్రమ కట్టడాలకు టౌన్ ప్లానింగ్ అధికారి ఆజ్యం పోయడం హాస్యాస్పదం... నిర్మాణాలకు నిర్మాణం చేపడుతున్న భవనాలకు ప్లానింగ్ చేసిన విధంగా నిర్మాణాలు చేపడుతున్న భవనాలకు భవన యజమానులకు నోటీసులు పంపని అసమర్థత అవకాశావాది దేవరకొండ మున్సిపాలిటీ అధికారి. అక్ర నిర్మాణాలకు తానే అడ్డుకట్ట వేయాల్సింది పోగా తన కనుసనల్లోనే అక్రమ నిర్మాణాలకు రాజ్యం పోస్టు వారు ఇచ్చే తాయిలాలకు దాసోహం అక్రమ నిర్మాణాల పాలిట ఆత్మబంధువు దేవరకొండ మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారి కృష్ణకుమారి అని చెప్పడంలో అతిశయోక్తి లేకపోలేదు...ఇదేంటని ప్రశ్నించిన పాత్రికేయ మిత్రులకు దురుసు సమాధానం ఇస్తే తనకేమీ తెలియదు అంటూ ఇటీవలనే తను బాధ్యతలు స్వీకరించినట్లు అర్థం పడటం లేదు సమాధానాలు చెప్పడం కూడా వారికే చెల్లింది..

## క్రీడలు మానసిక, మేధో వికాసానికి సోపానాలు: ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ గడ్డం నరేష్‌రెడ్డి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 7 : క్రీడలు మానసిక, మేధో వికాసానికి సోపానాలని ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ గడ్డం నరేష్ రెడ్డి అన్నారు. జార్జి రెడ్డి పి.డి.ఎస్.యూ ఆధ్వర్యంలో జార్జి రెడ్డి జయంతి స్మృతిలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ కి ముఖ్య అతిథిగా హాజరై క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జార్జి రెడ్డి లాంటి విద్యార్థి మేధావుల జీవితాలు ఆదర్శంగా నేటి తరం యువతరం విద్య లో, క్రీడలలో, సామాజిక బాధ్యతలో ముందు వరసలో ఉండాలని అన్నారు. జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ విద్యారంగ సమస్యల పై , విద్యా పరిరక్షణ కోసం చేస్తున్న కృషి అభినందనీయం అని అన్నారు.ఓయూ ఫిజికల్ ఎడ్యుకేషన్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ , ప్రొఫెసర్ రాజేష్ , జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ .ఎస్. నాగేశ్వర రావు , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.సుమంత్‌లి లు మాట్లాడుతూ దేశ చరిత్రలో ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థుల త్యాగాలు, పరిశోధనలు,పోరాటాలు ఉన్నతమైనవని గుర్తు చేశారు. జార్జిరెడ్డి ఓయూ విద్యార్థిగా అధ్యయనంలో మరియు ఫిట్నెస్ లో మంచి ప్రావీణ్యం ఉండేదని, ఈ తరం విద్యార్థులు కూడా వాటికి తగిన ప్రాధాన్యత ఇచ్చి రాణించాలని అన్నారు. జార్జిరెడ్డి జయంతి సందర్భంగా జనవరి 5 నుండి జనవరి 15 వరకు నిర్వహించే ఫిట్నెస్ మరియు కల్చరల్ కార్యక్రమాలలో విద్యార్థులు, యువకులు అధిక సంఖ్యలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ గ్రేటర్ హైద్రాబాద్ అధ్యక్షులు ఎం.వెంకటేష్, ఎస్.అంజి, సహాయ కార్యదర్శులు కోటేశ్వర్, ధనుష్, ఉస్మానియా యూనివర్సిటీ నాయకులు క్రాంతి,రంజిత్, నూతన్, బాలకృష్ణ, సాగర్, ప్రతాప్, భాను, మారుతి , వినయ్ తదితరులు పాల్గొన్నారు.





# రెండవ రోజు కొనసాగిన రిలే దీక్ష

**జిల్లా మంత్రి జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలి...**

**మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి....**



నల్లగొండ జిల్లా వార్తా మిర్రర్ ప్రతినిధి : లాటరీ ద్వారా ఎంపికఅయిన డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు వెంటనే స్వాధీన పరచడానికి జిల్లా మంత్రి జోక్యం చేసుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాట సాధన కమిటీ ఆధ్వర్యంలో నల్లగొండలోని పెద్ద గడియారం సెంటర్లో రెండవ రోజు రిలే నిరాహారదీక్ష లకు ముఖ్యఅతిథి గా జూలకంటి రంగారెడ్డి పాల్గొని దీక్షలో కూర్చున్న వాళ్లకు పూలదండలు వేసి దీక్షను ప్రారంభించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఉన్న టైంలో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చేసి నల్లగొండ పట్టణంలో సుమారు 552. ఇండ్ల నిర్మాణం చేపట్టి ఏడు సంవత్సరాలు గడుస్తున్న లాటరీ ద్వారా ఎంపికైన ఆనాడు ప్రభుత్వం వారికి ఇవ్వకపోవడం చాలా బాధాకరం అని అన్నారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా నల్లగొండ పట్టణంలో ఎంపికైన వారందరి కూడా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ తరపున వారు చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ వారు చేసే ఆందోళన కార్యక్రమాల్లో మా సంపూర్ణ మద్దతు ఉంటుందని, అవసరమైతే కలెక్టర్ తోని మంత్రులతోని ముఖ్యమంత్రి మాట్లాడి మీ అందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చేవరకు పనిచేస్తామని దీక్షలో కూర్చున్న లబ్ధిదారులందరికీ హామీ ఇచ్చారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మాజీ కౌన్సిలర్ యం డి సలీమ్ మాట్లాడుతూ నల్లగొండ పట్టణ 48 వార్డుల నుండి ఎంపికైన డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు రెండో రోజు రిలే నిరాహార దీక్షలు చేయడం జరుగుతుంది అని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే డబల్ బెడ్ రూమ్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎలాంటి రాజకీయాలకు తావు లేకుండా నిస్వార్ధంగా లాటరీ ద్వారా ఎంపికైన పేద ప్రజలందరికీ కూడా. ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, ఆవాజ్ సంఘం జిల్లా కార్యదర్శి. సయ్యద్ హాశ%శీ%. సిఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు డబ్బి కారు మల్లేష్. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరపల్లి వెంకటేశ్వర్లు, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి గంజి మురళీధర్. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కంబాలపల్లి ఆనంద్, మహిళా జిల్లా కన్వీనర్ దండెంపల్లి సరోజ, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రవి నాయక్. ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు తుమ్మల పద్మ సహాయ కార్యదర్శి భూతం అరుణ కుమారి, కునుకుంట్ల ఉమారాణి, సీఐటీయూ పట్టణ నాయకులు అద్దంకి నరసింహ, కోట్ల అశోక్ రెడ్డి, డివైఎఫ్ఐ నాయకులు నరేష్. రైతు సంఘం నాయకుడు ఊట్కూరు మధుసూదన్ రెడ్డి. డబు ల్ బెడ్ రూమ్ పోరాట కమిటీ కన్వీనర్ మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్, కో కన్వీనర్ గంజి నాగరాజు. లబ్ధిదారులు. విజయలక్ష్మి జయమ్మ కల్లూరు లక్ష్మీ సత్తమ్మ నగీన వెంకటయ్య రిజ్వాన్ ఎస్కే లతీఫ్ ప్రభాకర్ గౌసియా బేగం తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే కసిరెడ్డికి ఆజన్మాంతం రుణపడి ఉంటాం

**::: జిల్లెల్ల మాజీ సర్పంచ్.. రాములు**



కల్వకుర్తి జనవరి 7 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామ ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా వేచి చూస్తున్న బిటి రోడ్డు కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ప్రత్యేక చొరవతో జిల్లెల్ల నుండి యంగంపల్లి వరకు 2 కిలోమీటర్ల బీటి రోడ్ మంజూరు కావడం జరిగింది. బిటి రోడ్డును మంజూరు చేసినందుకు ఇరు గ్రామాల ప్రజల తరపున మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసారు.



## పేద ప్రజల ఆరోగ్యం కోసమే ఉప్పల చారిటబుల్ ట్రస్ట్

అమంగల్ జనవరి 7 వార్త మిర్రర్: ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో రాధాకృష్ణ మెమోరియల్ ట్రస్ట్ మరియు గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ గ్రామీణ ప్రాంతాల పేద ప్రజల ఆరోగ్యం కోసమే ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి 285 మంది కి షుగర్ బీపీ పరీక్షలు చేసి తగిన మందులు ట్రస్టు ద్వారా అందించారు ప్రజలు బాగుండాలని గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్యం పట్ల ప్రజలు నిర్లక్ష్యంగా ఉండకూడదని జాగ్రత్తగా ఉండాలని అవగాహన కల్పించేందుకు తరచూ ఉచిత వైద్య శిబిర్యాలని నిర్వహిస్తున్నట్లు కడ్తాల్ మండల మాజీ జడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ , ఆర్య వైశ్య సంఘం నాయకులు గంప శ్రీనివాస్ గుప్త తెలిపారు అదేవిధంగా ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్న ఉప్పల చారి ట్రబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ , డాక్టర్ ఉప్పల అఖిల్ మరియు వారి కుటుంబానికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు రమేష్, మాజీ ఎంపిటిసి గోపాల్, వసంత, యాదయ్య, రంగయ్య, అమృతం పాండు, మాజీ ఉప సర్పంచ్ వెంకటేష్, రామచంద్రయ్య, శేఖర్, తిరుపతి, సందీప్, అబ్బు రమేష్, మహేందర్, వగ్గు మహేష్, సురిగిమల్ల శేఖర్, శ్రీశైలం, గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సలహాదారులు
## హర్ కర వేణుగోపాలరావు కలిసిన శ్రీరామ్ శివకుమార్



సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 7 : ప్రోటోకాల్, పౌర సంబంధాల ప్రభుత్వ సలహాదారులు హర్ కర వేణుగోపాలరావు మర్యాద పూర్వకంగా ఏకలవ్య గ్లోబల్ ఫెడరేషన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ శ్రీరామ్ శివకుమార్ కలిశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ శివకుమార్ ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



## తార్నాక జంక్షన్ ఓపెనింగ్ ఎవరికోసం టెంపుల్ సాయి

**::: ట్రాఫిక్ ఇబ్బందితోనే మూసివేసిన జంక్షన్**

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 7..... గతంలో తీవ్ర ట్రాఫిక్ సమస్య ఉన్న కారణంగానే తార్నాక జంక్షన్ ను ట్రాఫిక్ పోలీసులు మూసివేసి వేయడం జరిగిందని ఇప్పుడు హడావుడిగా తిరిగి జంక్షన్ ను ప్రారంభించడంలో అర్థం ఏముందని తార్నాక డివిజన్ కు చెందిన టెంపుల్ సాయి ప్రశ్నించారు. తార్నాక చౌరస్తాలో గతంలో తీవ్రంగా ట్రాఫిక్ సమస్య ఉండేదని యూటర్న్ కారణంగా ఈ ట్రాఫిక్ సమస్య తొలగిందన్నారు. ఎవరో కొందరు ఫిర్యాదు చేసిన కారణంగా ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా ఉన్న జంక్షన్ ను తిరిగి ప్రారంభిస్తే వాహనదారులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొనవలసి వస్తుందని ఆయన పేర్కొన్నారు. నగరంలో జంక్షన్ల వద్ద ట్రాఫిక్ ను మళ్ళించి యూటర్న్ తీసుకోవడంతోనే ట్రాఫిక్ సమస్య పరిష్కారం జరిగిందని ఇక్కడ కూడా అదే అధికారులు చేయడం జరిగిందన్నారు. తిరిగి మరోసారి జంక్షన్ ను ప్రారంభిస్తే ట్రాఫిక్ సమస్య తలెత్తుతుందని ఆయన పేర్కొన్నారు ఈ విషయంలో ట్రాఫిక్ ఉన్నతాధికారులు పునః పరిశీలించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.


## బిజెపి కార్యాలయంపై
## దాడి ఖండించిన బిజెపి నాయకులు మణి



సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 7....బీజేపీ కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని బీజేవైఎం మహంకాళి సికింద్రాబాద్ జిల్లా మీడియా సెల్ కన్వీనర్ గడ్డం మని స్వామి గౌడ్ (మణి) పేర్కొన్నారు. మంగళవారం నాంపల్లిలోని బిజెపి కార్యాలయం పై యూత్ కాంగ్రెస్ నేతల దాడి సందర్భంగా మణి తార్నాకలో మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తలు గూండాలు, రౌడీల్లాగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రాళ్లతో, కర్రలతో చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు. ఇది పిరికిపిందల చర్య అని, ఇలాంటి దుర్మార్గమైన రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ అయిన కాంగ్రెస్ తన తీరును మార్చుకోకపోతే పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఇలాంటి ఘటనలను బిజెపి చూస్తూ ఊరుకో దన్నారు. తమ పార్టీ నాయకులు తలుచుకుంటే ఎలా ఉంటుందో ఒకసారి ఆలోచించుకోవాలన్నారు. తమ కార్యాలయం పై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# టీజీ జెనకోలో ఏ.ఈ.గా ఉద్యోగం సాధించిన అల్లీపూర్ యువకుడు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 7 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన చిలుముల రాహుల్ సిధార్థ గత ఆరు నెలల క్రితం తెలంగాణా ప్రభుత్వం నిర్వహించిన టీజీ జెనకో ఏఈ పోస్టులకు గాను... విజయవంతం గా ఉత్తీర్ణత సాధించి, టీజీ జెనకో లో ఏఈ గా ఉద్యోగం సాధించారు. జనవరి 6 వ తేదీన తెలంగాణా ప్రభుత్వం హైదరాబాద్, సెక్రటేరియట్ లో నిర్వహించిన ఉద్యోగ నియామకాల లో తెలంగాణా ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్కా చేతుల మీదుగా ఉద్యోగానియామక పత్రం అందుకున్నారు... కొత్తగూడెం పాల్వంచ పవర్ ప్లాంట్ లో ఏఈ గా ఈ రోజు పదవీబాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా చిలుముల రాహుల్ సిధార్థ ను అల్లీపూర్ గ్రామస్తులు అభినందించారు.



**కొలువుల కుటుంబం..**

విజయం సాధించిన రాహుల్ తండ్రి చిలుముల గంగారాం బిఎస్ఎన్ఎల్ లో జేఈ గా ఉద్యోగం చేస్తూ తన పిల్లలను క్రమశిక్షణ తో చదివించారు... వీరి పెద్దమ్మాయి శ్వేత హైదరాబాద్ లో యూనియన్ బ్యాంక్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్నారు... అల్లుడు కూడా హైదరాబాద్ లోనే యూనియన్ బ్యాంక్ మేనేజర్ విధులు నిర్వహిస్తున్నారు... కుమారుడు రాహుల్ సిధార్థ... హైదరాబాద్ కూకట్పల్లి జే ఎన్ టీ యూ లో ఈఈఈ సబ్జక్ట్స్ గా ఇంజనీరింగ్ చేసారు.... టీజీ జెనకో లో ఏఈ గా ప్రభుత్వ ఉద్యోగం వచ్చేవరకు హైదరాబాద్.. లో డెల్లోయిట్ సాఫ్ట్ వేర్ కంపెనీ లో సాఫ్ట్ వేర్ ఇంజనీర్ గా విధులు నిర్వహించారు... వీరి చిన్న కూతురు శృతి కూడా ఈ మధ్యనే ముంబయి లోని ట్రాన్సవోల్ట్ మొబిలిటీ లిమిటెడ్ అనే ప్రముఖ కంపలో సాఫ్ట్ వేర్ ఇంజనీర్ గా ఉద్యోగం సంపాదించారు. పిల్లలను క్రమశిక్షణ తో పెంచితే... అలాగే చదువుల విషయం లో సరియైన సమయలో సరియైన నిర్ణయం తీసుకుంటే విజయం ఎవరైనా సాధించ వచ్చని తెలిపారు.

# దేవరకొండ ఆర్టీసీ డిపోలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు






దేవరకొండ జనవరి 07 వార్త మిర్రర్ : దేవరకొండ ఆర్టీసీ డిపోలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా మంగళవారం నాడు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దేవరకొండ ఏఎస్పీ పి.మౌనిక, సీఐ నరసింహులు ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ డ్రైవర్లు డ్రైవింగ్ చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, చాలా పెద్ద బాధ్యత మీపై ఉందని అన్నారు. డ్రైవర్లకు మానసిక ఒత్తిడి ఉంటుందని, అయినప్పటికీ దృఢంగా ఉంటూ.. డ్రైవింగ్ లో జాగ్రత్తలు పాటించి ప్రయాణికులను గమ్య స్థానాలకు సురక్షితంగా చేర్చాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగితే మీ కుటుంబంతో పాటు, ఎదురుగా వచ్చే వారి కుటుంబాలు కూడా ఇబ్బంది పడాల్సి వస్తుందని అన్నారు. రోడ్డు భద్రతా సూచనలు ఎప్పటికప్పుడు పాటిస్తూ సురక్షిత డ్రైవింగ్ చేయాలని అన్నారు. డ్రైవింగ్ కు సంబంధించి డిపో అధికారుల నుంచి ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ నిబంధనలు పాటించాలని అన్నారు. ముఖ్యంగా సెల్ ఫోన్ మాట్లాడుతూ.. డ్రైవింగ్ చేస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని అన్నారు. మిమ్మల్ని నమ్ముకుని ప్రయాణికులు, మీ కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని జాగ్రత్తగా డ్రైవ్ చేసి ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు ఇవ్వాలన్నారు. ఆర్టీసీ అంటే ప్రజలకు, ప్రయాణికులకు పూర్తి విశ్వాసం ఉంటుందని, ఆ నమ్మకాన్ని కోల్పోవద్దని పలు సూచనలు చేశారు. డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు మాట్లాడుతూ.. దేవరకొండ డిపో పరిధిలో గతంతో పోలిస్తే చాలావరకు ప్రమాదాలు తగ్గాయని అన్నారు. డ్రైవర్లు రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తూ.. ప్రయాణికులను సురక్షితంగా తరలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు, ఎంఎఫ్ కృష్ణయ్య, వెల్ఫేర్ బోర్డు మెంబర్స్ పాపారాజు, సమద్, మరియు సిబ్బంది, పాల్గొన్నారు.

## హెచ్.ఎం.పి.వి. వైరస్ బారిన పడకుండా

# తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు

మిర్యాలగూడ, జనవరి 7:- చైనాలో మెటాన్యుమోవైరస్ (హెచ్ఎంపివి) శరవేగంగా విస్తోరిస్తోన్న ప్రస్తుత పరిస్థితుల్లో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. ముందస్తు చర్యలు చేపట్టింది. కేంద్ర వైద్య ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఇచ్చిన సూచనలకు అనుగుణంగా శరవేగంగా నిర్ణయాలను తీసుకుంది. ఈ మేరకు తెలంగాణ ప్రజారోగ్యం, కటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ డైరెక్టర్ డాక్టర్ బీ రవీందర్ నాయక్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఇప్పటివరకు రాష్ట్రంలో ఒక్క హెచ్ఎంపీవీ కేసు నమోదు కాలేదని స్పష్టం చేశారు. దీని బారిన పడకుండా ఉండటానికి పలు సూచనలు ఇచ్చారు. హెచ్ఎంపీవీ మరో రెస్పిరేటరీ వైరస్ అని, చలికాలంలో జలుబు, ఫ్లూ తరహా లక్షణాలు కనిపిస్తాయని వివరించారు. ప్రత్యేకించి చిన్నపిల్లలు, వయోధిక వృద్ధులు దీని బారిన పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు కొన్ని సూచనలను తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుందని కోరారు. చేయాల్సినవి- చేయకూడని వివరాలను ప్రకటనలో పొందుపరిచారు. చేయాల్సినవి తెలుపుతూ దగ్గు, తుమ్ముతున్నప్పుడు నోటికి లేదా ముక్కుకు హ్యాండ్ కర్చీఫ్ లేదా టిష్యూ పేపర్నుల్ అడ్డు పెట్టుకోవాలి. సబ్బు లేదా అల్కహాల్తో కూడిన శానిటైజర్తో తరచూ చేతులను శుభ్రపర్చుకోవాలిన్నారు. గుంపుగా ఉండే ప్రదేశాలకు వెళ్లకూడదన్నారు. అలాంటి ప్రదేశాలకు వెళ్లాల్సి వస్తే జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఫ్లూతో బాధపడుతున్న వారికి దూరంగా ఉండాలన్నారు. జ్వరం, దగ్గు, జలుబుతో బాధపడుతున్నప్పుడు బహిరంగ ప్రదేశాలకు వెళ్లకూడదన్నారు. గుంపులో తిరగకూడదన్నారు. చాలినంత మంచినీళ్లు తీసుకోవాలన్నారు. పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. అనారోగ్యం బారిన పడినప్పుడు ఇతరులను కలుసుకోవడాన్ని తగ్గించాలన్నారు. ఇంట్లోనే ఉండాలని గాలి ధారాళంగా వచ్చేలా చేసుకోవాలన్నారు. కంటి నిండా నిద్రపోవాలన్నారు. చేయకూడనివి విషయాలు తెలుపుతూ ఇతరులకు షేక్ హ్యాండ్స్ ఇవ్వకూడదన్నారు. ఒకసారి వినియోగించిన టిష్యూ పేపర్లు, హ్యాండ్ కర్చీఫ్ మళ్లీ వాడకూడదన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారితో దూరంగా ఉండాలన్నారు. తరచూ కంటిని నలుపుకోవడం, ముక్కు, నోటిని చేత్తో తుడుచుకోవడాన్ని మానుకోవాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో ఉమ్మివేయకూడదని పేర్కొన్నారు. డాక్టర్ లను సంప్రదించకుండా సొంతంగా ఎలాంటి మెడిసిన్ వాడకూడదని హెచ్చరికలు చేశారు.



# విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి నిధులు పెంచాలని ఎస్.ఎఫ్.ఐ డిమాండ్

గుడిపల్లి జనవరి 07 వార్త మిర్రర్ : ఎస్.ఎఫ్.ఐ దేవరకొండ కమిటీ ఆధ్వర్యంలో గుడిపల్లి మండల కేంద్రం లో మంగళవారం నాడు ఎస్ఎఫ్ఐ సభ్యత్వ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రామావత్ లక్ష్మణ్,బుడిగ వెంకటేష్, మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు మెస్ ఛార్జీలను ఎస్.ఎఫ్.ఐ పోరాటం ఫలితంగా పెంచారు. కానీ వసతిగృహాల విద్యార్థులే మధ్యాహ్నం భోజనం పాఠశాలలోనే చేస్తున్నారు. ఎస్.ఎఫ్.ఐ పోరాటాల ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్ లో చదివే విద్యార్థులకు మెస్ ఛార్జీలను పెంచడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనం మెనూ పెంచకుండా ప్రైమరీ విద్యార్థులకు 4.97 పైసలతో 6,7,8 తరగతుల విద్యార్థులకు 7.45 పైసలతో 9,10 తరగతుల విద్యార్థులకు 9.95 పైసలతో భోజనాన్ని అందిస్తున్నారన్నారు. ఖైదీలకు 87 రూపాయలతో భోజనం అందించే ప్రభుత్వాలు నేటి బాలలే రేపటి పౌరులు అని చెప్పుకుంటూ దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే రూపుదిద్దుకుంటాయని గొప్పలుగా సభలలో చెప్పుకుంటున్న ప్రభుత్వ పెద్దలు ఈ దేశ భవిష్యత్తు మార్చే విద్యార్థులకు పది రూపాయల లోపు మధ్యాహ్న భోజనం పెట్టడం సిగ్గుచేటు అన్నారు. కాబట్టి తక్షణమే పేద విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపించకుండా మధ్యాహ్న భోజనం మెనూ ను పెంచాలని కోరారు. తక్షణమే విద్యాసంస్థలో ఉన్న సమస్యలను ప్రభుత్వ విద్యాధికారులు పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. మధ్యాహ్న భోజనం మెనూ పెంచుకుంటే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులతో ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. రామావత్ చరణ్ శివ, మనోహర్ ఆంజనేయులు, యాదయ్య, సుందర్, సోమేశ్, వెంకటయ్య పాల్గొనడం జరిగింది.





## విద్యాసంస్థల, గురుకులాల విద్యార్థులు కొత్త వైరస్ బారిన పడకుండా చూసుకోవాలని అవగాహన సదస్సు




మిర్యాలగూడ జనవరి 7:-( వార్త మిర్రర్): విధ్యా సంస్థల్లో, హాస్టళ్లలో విద్యార్థులకు పరిశుభ్రతపై, వైరస్ గురించి అవగాహన కల్పించి హ్యూమన్ మెటా న్యుమో వైరస్ (హెచ్ఎంపివి) సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఎమ్మెల్యే బిఎల్ఆర్ కోరారు ఆధ్వర్యంలో స్థానిక ఎఆర్పి గార్డెన్స్ లో హ్యూమన్ మెటాన్యుమో వైరస్ (హెచ్ఎంపివి)గురించి నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అంచుకు కూడ వైరస్ రాకుండా చూసు కోవాలని కోరారు. శనివారం ప్రభుత్వ డాక్టర్స్, ఆదివారం ప్రైవేట్ డాక్టర్స్ వైద్య సేవలం దించాలని కోరారు. రాష్ట్రంలో మిర్యాలగూడలో అందరికంటే ముందు అవగాహన సదస్సు నిర్వహించారని ఆయన తెలిపారు. వైరస్ వల్ల వ్యాధి సంక్రమిస్తుందని నివారణ చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ అమిత్ కోరారు. తీవ్రమైంది కాదని డాక్టర్ జె.రాజు అన్నారు. కార్బో హైడ్రేట్స్ తీసుకోవడం తగ్గించుకోవాలి, వ్యాధి నిరోధక శక్తిని పెంచుకోవాలని ఐఎంఎ అధ్యక్షుడు డాక్టర్ సతీష్ కుమార్ అన్నారు. సదస్సులో తహసీల్దార్ ఎన్.హరిబాబు, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ కేసా రవి, డాక్టర్ సంజయ్, డాక్టర్ గిరిప్రసాద్, డాక్టర్ కిషోర్, ఎంఈఓలు ఎల్. బాలు, బాలాజినాయక్, సక్రునాయక్, వరలక్ష్మిలు పాల్గొన్నారు.



## బెస్ట్ చైల్డ్ అవార్డు పొందిన చిన్నారి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 7 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని ఇటిక్యాల తెలంగాణ మోడల్ స్కూల్లో 7వ తరగతి చదువుతున్న మల్యాల నేహశ్రీ చిన్న తనం నుండి భరతనాట్యం,ఫోక్ డాన్స్, షార్ట్ ఫిలింలో యాక్టింగ్, సినిమాల డ్యాన్స్ లలో శిక్షణ పొందుతూ, ఉమ్మడి కరీంనగర్ జిల్లాల యూట్యూబ్ స్టార్లకు బాబా అసోసియేషన్ హైదరాబాద్ ఆధ్వర్యంలో బెస్ట్ చైల్డ్ ఆర్టిస్ట్ గా సన్మానం చేసి జ్ఞాపిక ను అందజేశారు..నేహశ్రీ ఇప్పటికే పలు షార్ట్ ఫిలింలో నటించి అందరిని ఆకర్షించారు.. చిన్నతనంలోనే పలు అవార్డులు రావడం, ఇటిక్యాల గ్రామానికి పేరు ప్రఖ్యాతులు తెచ్చిన మల్యాల నరేష్-లత ల కూతురు నేహశ్రీ ని గ్రామస్తులు,పలువురు అభినందించారు.



## సమాచార హక్కు చట్టం రక్షణ సమితి క్యాలెండర్ను ఆవిష్కరించిన ఆర్డీవో

అచ్చంపేట జనవరి 07 వార్త మిర్రర్ : సమాచార హక్కు చట్టంపై ప్రతి ఉద్యోగి అవగాహన కలిగి ఉండాలనీ అచ్చంపేట ఆర్డిఓ అన్నారు. అచ్చంపేట పట్టణంలో మంగళవారం నాడు ఆర్డీవో కార్యాలయంలో సమాచార హక్కు చట్టం రక్షణ సమితి నూతన క్యాలెండర్ ను ఆర్డీవో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ప్రభుత్వ వ్యవస్థ, అధికార యంత్రాంగంలో పారదర్శకత, జవాబుదారీతనం, అవినీతిరహితం తీసుకురావాలన్న ముఖ్య ఉద్దేశంతోనే ఈ సమాచార హక్కు చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజీమ్ మహమ్మద్ కోశాధికారి ఆనంద్ కార్యవర్గ సభ్యులు సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చత్తీస్ గాడ్ లో పత్రికా విలేకరి హత్య హేయమైన చర్య? హంతకులను కఠినంగా సృష్టించాలి

### ::: ప్రజా సంఘాలు, జర్నలిస్టులు

మిర్యాలగూడ జనవరి 7:-(వార్తమిర్రర్) : నిజాయితీ గల పాత్రికేయుడిని అతి కిరతకంగా హత్య చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని తెలంగాణ మట్టిమనిషి వెనేపల్లి పాండురంగారావు కోరారు. మంగళవారం విలేఖరులతో మాట్లాడుతూ సినిమాలు జీవితాలను. జీవితాలు సినిమాలను ప్రభావితం చేస్తున్నాయేమో కాని మనం మాత్రం మొద్దుబారి పోతున్నామన్నారు. సున్నితత్వం కోల్పోతున్నామన్నారు. స్పందనలు మర్చిపోయామన్నారు. గుండె కింద తడి ఇంకి పోయిందని ఏమి పట్టనితనమన్నారు. మన దాకా వచ్చినా కదల లేని జడత్వం పాలకులేమో, అనేక ప్రలోభాలు, పనికిమాలిన విషయాలు మన ముందుకు నెట్టి మనలో మనం కొట్టుకు చస్తుంటే, మొలకెత్తే ప్రతి ప్రశ్న ను నరుక్కుంటు తమకు ఎదురులేకుండా చేసుకుంటున్నారు, పాలకుల రంగులు మారుతున్నాయన్నారు. కాని రక్త దాహం మాత్రం తీరడం లేదన్నారు. అవినీతి, అక్రమాలు, అన్యాయాలు ఎదురించిన పాత్రికేయులు, న్యాయవాదులు, ప్రజాసంఘాలవారిని అధికారులను అతి కిరా తకంగా చంపడం పదేళ్ల లో బాగా పెరిగి పోయిందన్నారు. వీటన్నింటికి పరాకాష్ట చత్తీస్ ఘడ్ లో యువ విలేఖరిని అతికిరాతకంగా హత్య చేయడం దారుణమన్నారు. అభివృద్ధి పేరుతో జరుగుతున్న అరాచకాలు, విధ్వంసంలో భాగమేనన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి తమ కోసం నిజాయితీగా పని చే సేవాళ్ళను కాపాడుకోవాలన్నారు. ఇలాంటి దుర్మాగాలను అరికట్టాలన్నారు. న్యాయస్థానాలు శీఘ్రంగా స్పందించి కఠినంగా శిక్షించాలని, ఇలాంటి పాలకులను ఓడించాలని కోరారు.

**హంతకులను కఠినంగా శిక్షించాలి....జర్నలిస్టులు**

హంతకులను కఠినంగా శిక్షించాలని మిర్యాలగూడ పాత్రికేయులు రంగా శ్రీనివాస్, కె.నాగయ్య, ప్రభ వెంకన్న, రంగా శ్రీనివాస్, బొంగరాల మట్టయ్య, అన్నెబోయిన మట్టయ్య, పైలం వెంకటయ్య, చిట్యాల శ్రీనివాస్, ఖాజా హామీదుద్దీన్, ఎండీ అస్లం, ఎస్కే.అయూబ్, మందా సైదులు, నాజిం, నాగాచారి, జంగా లక్ష్మణ్, జి.మహేష్, జయరాజు, రామకృష్ణ, బాలాజీ, వి.మహేష్, లక్ష్మినారాయణలు కోరారు. హత్యను ఖండిస్తూ దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# పాలకుల విధానాలకు వ్యతిరేకంగా ప్రజాఉద్యమాలు

### హామీలు అమలు చేయని ప్రభుత్వాలు : మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి






మిర్యాలగూడ జనవరి 7:-(వార్తమిర్రర్) : పాలకులు అవలంభిసస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా భవిష్యత్ లో ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం నార్కెట్ పల్లిలో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కేంద్రంలో బీజేపీ, రాష్టంలో కాంగ్రెస్ అనేక హామీలు ఇచ్చిందని, అధికారంలో వచ్చాక వాటిని అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలమైందని ఆరోపించారు. మోడీ పాత విధానాలే అవలంభిస్తున్నారని, ప్రజల దృష్టిని మల్లించేందుకే జమిలి ఎన్నికలు తెరపైకి తెచ్చారని విమర్శించారు. ప్రజలు జమిలి ఎన్నికలు కావాలని కోరుకోలేదని అయిన ప్రజాలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా జమిలి ఎన్నికలు అంటూ హడావుడి చేస్తూన్నారని ధ్వజమెత్తారు. మతం, సెంటిమెంట్ పేరుతో దేశంలో ప్రజల్లో ఐక్యత లేకుండా చేస్తున్నారన్నారు. రాజకీయాన్ని ఒక పెద్ద వ్యాపారంగా మార్చారని, బడాబాబుల, కార్పొరేట్ శక్తులు రాజకీయాల్లో చొరబడి ప్రజాస్వామ్యన్నీ ఖూని చేస్తున్నారన్నారు. ఎన్నికలో పోటీ చేయండి, కోట్ల రూపాయలు ఖర్చు చేసి అధికారంలోకి వచ్చాక సంపాదించుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఎన్నికలలో 6 గ్యారంటీలు చెప్పిందని, అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిన హామీలు అమలు కాలేదన్నారు. అమలు చేసిన కొన్ని హామీలు కూడా పూర్తిగా అమలు చేయడంలేదన్నారు. హామీలు అమలుకు నిధుల కొరత సాకు చూపడం సరికాదన్నారు. ఎన్నికల ముందు రాష్టం అప్పుల్లో ఉన్నదని కాంగ్రెస్ కు ముందే తెలుసునని, అయిన హామీలు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. ప్రజా సంక్షేమం అమలు కాకపోవడంతో అన్ని వర్గాల ప్రజల్లో వ్యతిరేకత, అసంతృప్తి వస్తున్నదన్నారు. వెంటనే ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. జిల్లా లో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలన్నారు. డిండి ఎత్తిపోతల పథకానికి నిధులు కేటాయించడం హర్ష నీయమన్నారు. సీపీఎం ఉద్యమాల ఫలితమే నిధులు మంజూరు అయ్యాయన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో ప్రజా ఉద్యమాలు చేయాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ కార్యకర్తలు నాయకులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో ఉన్న ప్రజా సమస్యలను గుర్తించి ఉద్యమాలు చేసి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డబ్బికార్ మల్లేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్రెడ్డి, నారి ఐలయ్య, కందాల ప్రమీల, సయ్యద్, హాషం, లక్ష్మీనారాయణ, పాలడుగు నాగార్జున, పాలడుగు ప్రభావతి, వీరేపల్లి వెంకటేశ్వర్లు, బండ శ్రీశైలం జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ పెంచి ఎన్నికలకు వెళ్లాలి-దేవేందర్ యాదవ్

### మద్యం షాపుల లైసెన్స్ లో గౌడలకు 25% రిజర్వేషన్ అమలు చేయాలి-సుర్వి వెంకటేష్ గౌడ్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో ఓబీసీ మోర్చా మండల కమిటీ అధ్యక్షుడు సుర్వి వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తో బీసీ డిక్లరేషన్ పేరుతో బలహీనవర్గాలకు హామీలను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఉపాధ్యక్షుడు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్ పాల్గొని మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పెంచి ఎన్నికల కు వెళ్ళాలి అని అన్నారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన డిక్లరేషన్ లోని ప్రభుత్వ సివిల్ కన్ స్ట్రాషన్ , మెయింటెనెన్స్ కాంట్రాక్టులలో బీసీలకు 42% రిజర్వేషన్. బీసీ సబ్ ప్లాన్ కు అత్యధిక నిధులు మంజూరు చేసేందుకు మొదటి అసెంబ్లీ సెషన్ లోనే చట్టబద్ధమైన హెూదాతో మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేస్తామన్నారు. బీసీ సంక్షేమానికి ఒక సంవత్సరానికి 20వేల కోట్ల చొప్పున 5 ఏళ్ల లో లక్ష కోట్లు కేటాయింపులు చేస్తామన్నారు. ఎంబీసీల అభివృద్ధి కోసం ఎంబీసీ సంక్షేమ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేస్తామన్నారు. బీసీ కులాల సమగ్ర అభివృద్ధికి కార్పొరేషన్ ల ఏర్పాటు, బీసీ యువతకు చిరు వ్యాపారాల నిర్వహణ కోసం బ్యాంక్ రుణాలు, ఉన్నత విద్య కోసం 10 లక్షలు వరకు పూచికత్తులేని వడ్డీ లేని రుణాలు ఇస్తాం అన్నారు.ప్రొఫెసర్ జయశంకర్ బీసీ ఐక్య భవనాలు ఆ భవనాలలో క్యాంటీన్లతో కూడిన లైబ్రరీలు, స్టడీ సర్కిల్ ను ఏర్పాటు. ప్రతి మండలంలో నవోదయ విద్యాలయాలతో సమానంగా బీసీలకు కొత్త గురుకులాలు ప్రతి జిల్లాలో ఒక కొత్త డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామన్నారు. బీసీ కుటుంబాల యువతకు ర్యాంకులతో సంబంధం లేకుండా ఫీజు రియంబర్స్మెంట్ ఇస్తాం అన్నారు. తెలంగాణ మత్స్య అభివృద్ధి బోర్డు ఏర్పాటు చేసి ఆక్వాకల్చర్ ను ప్రోత్సహించడం క్యాప్టివ్ సీడ్ నర్సరీలు మార్కెటింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేస్తామన్నారు. ఈత చెట్ల పెంపకానికి ప్రతి గ్రామానికి ఐదు ఎకరాల భూమిని కేటాయింపు. ఈత మొక్కలు బిందు సేద్యం కాంపౌండ్ల నిర్మాణం పై 90% సబ్సిడీ ఇవ్వడం. మద్యం షాపుల లైసెన్సుల్లో గౌడలకు 25% కు రిజర్వేషన్ను పెంచడం. జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జనగామ జిల్లాగా ఏర్పాటు చేస్తాం. తెలంగాణ మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి పారిశ్రామిక ప్రోత్సాహం అందిస్తామన్నారు. జగిత్యాల నారాయణపేట భువనగిరిలో పవర్లూమ్ క్లస్టర్లను ఏర్పాటు. పద్మశాలీలకు పవర్లూమ్స్ పరికరాలపై 90% సబ్సిడీ. మంగలి, స్వర్ణకారులు, కుమ్మరి, వడ్రంగులు,కుమ్మరులకు 90% సబ్సిడీతో కూడిన టూల్ కిట్స్ ఇవ్వడం. రాష్ట్రవ్యాప్తంగా దోబీగడ్ల ఆధునీకరణ కోసం ప్రతి జిల్లాకు 10 కోట్లు కేటాయింపు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సుర్వి రాజు గౌడ్ దాసోజు వెంకటాచారి వంగరి రఘు ,ఉష్కాగుల గిరిబాబు, కట్కూరి వెంకటేష్, బూస శీను ,గంజి సునీల్ ,సుర్వి లింగస్వామి, సంగిశెట్టి లక్ష్మీనారాయణ, పర్సనబోయిన బుగ్గ రాములు, బద్దం యాదయ్య , నర్రి నరసింహ, కాట్కూరి శ్రీకాంత్ , గూడూరు మంజునాథరెడ్డి, చెరుకుపల్లి రాజా రమేష్, బింగి నర్సింగరావు, కోగురు శ్రవణ్, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# పాదాచారిలకు దారి ఏది! కండ్ల ముందే కబ్జా అడిగే నాధుడే లేడా!

## దారిపై వ్యాపార బోర్డులు, మద్యం ప్రియుల వెహికల్స్ పార్కింగ్! ప్రభుత్వానికి ఆదాయం అందించే వ్యాపారాలు ముఖ్యమా.! ప్రజల ప్రాణాలు ముఖ్యమా!






హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : హయత్ నగర్ డిపో రోడ్డు లో పక్కనే కృష్ణవేణి హాస్పిటల్ అంబులెన్స్ ల హడావిడి పక్కనే ఆర్టీసీ 1 డిపో 2 డిపో బస్సుల రాకపోకలు అధికం. సివిల్ కోర్టు వెళ్లే దారి కార్లు, టూ వీలర్స్ వెహికల్ హడావుడి, ఇక్కడే పెద్ద పెద్ద ప్రైవేటు స్కూల్స్ స్కూల్ బస్సులు అధికం నిత్యం రద్దీగా ఉండే ప్రాంతం ప్రజలకు నడవాలంటే ఇబ్బంది, ఇక్కడే 6 లైన్ల హైవే రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించి ప్రజల సౌకర్యార్థం పాదచారిలకు వేసిన రోడ్డులో ప్రజలు నడవకుండా కబ్జా చేసిన, వ్యాపార ప్రకటన బోర్డులు, వైన్స్ కు బార్ కు వచ్చే మద్యం ప్రియుల టూ వీలర్ వాహనాల పార్కింగ్, అదే దారిలో చేపలు అమ్ముకునే షాపులు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ల బోర్డులు, ఫ్రూట్స్ అమ్ముకునే బండ్లు, ఇవి అధికారులకు కనిపించకనా. ! ప్రజా ప్రతినిధులకు తెలవకనా.! వీళ్ళ కబ్జాతో ప్రజలు స్కూల్ పిల్లలు రోడ్డు మీద ప్రమాదకరంగా వాహనాల మధ్య నడవాల్సి వస్తుంది గతంలో పలుమార్లు ప్రమాదాలు కూడా జరిగినావి అయినా పట్టించుకోని అధికారులు, ప్రజా ప్రతినిధులు పాఠశాల నుంచి వెళ్లే విద్యార్థిని విద్యార్థులు, కాలనీ ప్రజలు, ఇంటికి ఎలా చేరాలి, పాదాచారిలకు ఏర్పాటు చేసిన రోడ్డులో ప్రజలు నడవకుండా కబ్జా చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాటితే పట్టించుకునే నాధుడే లేడా..! అధికారులలో చలనం రాకపోతే ప్రజలే తిరగబడాలి.! ప్రజలు నడిచే దారిని కబ్జా చేసినవారిపై యువజన సంఘాలు, విద్యార్థి సంఘాలు ముందుకొచ్చి ఫిర్యాదు చేయాలి.! వారి కబ్జా నుంచి రోడ్డుకు విముక్తి చేయాలి



## క్రీడ మైదానాన్ని పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి

### క్రీడలతో స్నేహ బంధాలు మెరుగుపడతాయి-కోన్ రెడ్డి నరసింహ

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఎస్,ఎన్ ప్రీమియర్ లీగ్ 2025 సీజన్ -4 క్రికెట్ క్రీడల ప్రారంభోత్సవం సందర్భంగా క్రీడా మైదానాన్ని పరిశీలిస్తున్న కాంగ్రెస్ మండల నాయకులు ఉప్పల లింగ స్వామి, మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ, క్రీడ నిర్వాహకులు రిపోర్టర్ కొండ శ్రీకాంత్, నవీన్ గౌడ్, ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడా మైదానం క్రీడలకు అనుకూలంగా ఉందని అన్నారు, వచ్చే క్రీడాకారులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా వాటర్, మెడికల్ కిడ్స్, తదితర ఏర్పాట్లను చేయాలని తెలిపారు



## పాత్రికేయులు అద్దంకి నాగేశ్వరరావు పదో వర్ధంతి

మిర్యాలగూడ జనవరి 7:- (వార్తమిర్రర్) : పాత్రికేయులు కీ.శే అద్దంకి నాగేశ్వరరావు పదో వర్ధంతి మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి న్జిళులర్పించారు. ఆయన పత్రిక రంగంలో చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ నెల 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఐఎంఎ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నారని సామాజికవేత్త డాక్టర్ జె.రాజు తెలిపారు. జర్నలిస్టులు ఖాజా హమీదుద్దీన్, వాడపల్లి రమేష్, అన్వేషి పత్రిక ఎడిటర్ అన్నెబోయిన మట్టయ్య, పైలం పత్రిక ఎడిటర్ పైలం వెంకటయ్య, ప్రజాలహరి పత్రిక ఎడిటర్ చిట్యాల శ్రీనివాస్ శర్మ, కె.ఉమామహేశ్వర్ రెడ్డి, ఎలుగుబల్లి వెంకట్, బొంగరాల మట్టయ్య, రంగా శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## నారాయణపూర్

## ప్రీమియర్ లీగ్ సీజన్ - 4 క్రీడల్ని విజయవంతం చేద్దాం!

### యువత క్రీడలపై ఆసక్తిని పెంచుకోవాలి-ఉప్పల లింగస్వామి



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : నూతన సంవత్సర, సంక్రాంతి సందర్భంగా సంస్థన్ నారాయణపూర్ ప్రీమియర్ లీగ్ 2025 సీజన్ - 4 క్రికెట్ క్రీడలను విజయవంతం చేయాలని అన్నారు, కాంగ్రెస్ మండల నాయకులు (క్రీడల స్పాన్సర్) ఉప్పల లింగస్వామి ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత క్రీడలపై ఆసక్తిని పెంచుకోవాలని అన్నారు క్రీడలతో స్నేహ సంబంధాలు మెరుగుపడతాయన్నారు, మన ప్రాంతంలో మత్తు, మద్యం, వంటి వ్యసనాల వైపు యువతని దూరం చేయడానికి యువత క్రీడలపై ఆసక్తి చూపేలా క్రీడారంగాన్ని బలోపేతం చేయవలసిన అవసరం ఉందని తెలిపారు, ఉప్పల లింగస్వామి



## జీడీపీ 6.4 శాతమే!

### 2024-25లో అంచనాలను విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వం గత నాలుగేండ్లలో ఇదే కనిష్ఠ స్థాయి..

న్యూఢిల్లీ, జనవరి 7 : దేశ ఆర్థిక రంగానికి బీటలుపడుతున్నాయా! ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే ఇది నిజమేననిపిస్తున్నది. ప్రపంచంలో అత్యంత వేగవంతమైన వృద్ధిని నమోదు చేసుకుంటున్నదని భారతేనని నరేంద్ర మోదీ సర్కార్ చేస్తున్న ప్రచారం అంతావుత్తదేనని తేలిపోయింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశ వృద్ధిరేటు 6.4 శాతానికి పరిమితంకానున్నదని స్వయంగా కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. కరోనా తర్వాత ఇదే కనిష్ఠ స్థాయి వృద్ధిరేటు కానున్నదని అంచనా. తయారీ, సేవల రంగాలు నిరాశాజనక పనితీరు కనబర్చడం వల్లనే వృద్ధి మందగిస్తున్నదని నివేదికలో వెల్లడించింది. కరోనా దెబ్బకు 2020-21లో దేశ వృద్ధిరేటు మైనస్ 5.8 శాతంగా నమోదైన విషయం తెలిసిందే.

**ముందస్తు అంచనా ఇదే తొలిసారి..**

దేశ వృద్ధిరేటు అంచనాను కేంద్ర ప్రభుత్వం విడుదల చేయడం ఇదే తొలిసారి కావడం విశేషం. గతంలో ఎప్పుడూ ముందస్తు అంచనాలను విడుదల చేయలేదు. మరోవైపు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రిజర్వు బ్యాంక్ అంచనావేసిన 6.6 శాతం కంటే ఇది తక్కువగా ఉన్నది. అలాగే ఆర్థిక మంత్రిత్వశాఖ కూడా 6.5 శాతం నుంచి 7 శాతంగా ఉంటుందని అంచనాను వెల్లడించాయి. వచ్చే నెల 1న పార్లమెంట్లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టనున్న సార్వత్రిక బడ్జెట్ కంటే ముందు విడుదలైన ఈ ముందస్తు జీడీపీ అంచనాలు ఉపయోగపడనున్నాయి. తయారీ రంగ వృద్ధి 9.9 శాతం నుంచి 5.3 శాతానికి పడిపోనున్నదని ఈ అంచనాల్లో పేర్కొంది. అలాగే ట్రేడ్, హెూటళ్లు, రవాణా, కమ్యూనికేషన్ రంగాలు కలుపుకొని 5.8 శాతం వృద్ధిని సాధించనున్నాయని వెల్లడించింది. మరోవైపు, వ్యవయసాయ రంగం 3.8 శాతం వృద్ధిని నమోదు చేసుకోనున్నదని అంచనా. దేశ జీడీపీ 2024-25లో రూ.324.11 లక్షల కోట్లకు చేరుకుంటుందని అంచనా. 2023-24లో రూ.295.36 లక్షల కోట్లుగా ఉన్నది.